ప్రతీ పనికి ఓ రేటు లేదంటే లేటు..

- రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి మరక
- నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్టు ఆరోపణలు
- పెద్దఎత్తున ముడుపులు వసూలు చేస్తున్నట్టు విమర్శలు

6



తోగ్గూడెం మినీ మేడారంలో దేవతలను దర్శించుకుంటున్న భక్తులు



బిందెతో వనదేవతల కోసం ఎదురు చూస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పాయం



చిరుమళ్లలో భక్త జనం

వనమంతా జనం

- పలుచోట్ల సందడిగా సమ్మక్క,సారలమ్మ జాతరలు
- చిరుమళ్లలో వనదేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క
- తోగ్గూడెం జాతరలో మొక్కుల జోరు
- బొజ్జాయిగూడెంలో గుబాళించిన ఆదివాసీ సంప్రదాయాలు
- మొక్కులు అప్పగించిన పలువురు ప్రముఖులు

6

వనమంతా సందడి నెలకొంది. వనదేవతలు సమ్మక్క,సారలమ్మల మినీ జాతరలు పలుచోట్ల ఘనంగా జరుగుతున్నాయి. భద్రాద్రి జిల్లా కరకగూడెం మండలం చిరుమళ్ల గ్రామంలో వనదేవతలు గురువారం గద్దెలపై కొలువుదీరారు. మంగళవారం జాతర ప్రారంభం కాగా, బుధవారం సారలమ్మ, పగిడిద్దెరాజులు గద్దెలపై కొలువు తీరగా.. గురువారం సమ్మక్క జనసంద్రంలోకి వచ్చింది. కాగా పంచాయతీరాజ్ మంత్రి సీతక్క చిరుమళ్లలో తల్లులను దర్శించుకున్నారు. ఆమెతోపాటు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర, ఐటీడీఏ పీవో రాహుల్ వనదేవతలను దర్శించుకున్నారు. జాతరకు భక్తులు భారీగా తరలివచ్చారు.

\- ఆంధ్రజ్యోతి, కరకగూడెం/మణుగూరు టౌన్/ఇల్లెందు రూరల్

అటు వైరస్ దాడి.. ఇటు బర్డ్‌ఫ్లూ భయం కోళ్ల పరిశ్రమను ఆగం చేస్తున్నాయి. ఇప్పటికే లక్షలాది బాయిలర్ కోళ్లు మృత్యువాత పడగా, కోళ్ల ఫారాలు ఖాళీ అయ్యాయి. మరోవైపు చికెన్ వ్యాపారంపై ఆధారపడిన వారు విక్రయాలు లేక నష్టాల పాలవుతున్నారు. కోళ్లను తింటే రోగాలు ఖాయమని ప్రచారం జరుగుతుండటంతో చికెన్ ప్రియుల్లో అధికశాతం అటువైపు చూడటం లేదు. ఇలా ఒకదానికొకటి లింకు ఉండటంతో పౌల్ట్రీ పరిశ్రమ కుదేలవుతోంది. ఇరు జిల్లాల్లో ఈ ప్రభావం రోజు రోజుకూ పెరుగుతోంది. బర్డ్‌ఫ్లూ తెలంగాణలో లేదని అధికారులు చెబుతున్నా, సోషల్ మీడియాలో వస్తున్న రకరకాల వార్తలు జనాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత నెల నుంచి వైరస్ వ్యాపించి కోళ్లు మృత్యువాత పడటం కూడా ఈ ఆందోళనకు కారణంగా నిలుస్తోంది.



వైరస్‌తో కోళ్లు మృతిచెందగా వెలవెల బోతున్న ఓ రైతు కోళ్ల ఫారం

పౌల్ట్రీ పల్టీ

- అటు వైరస్ దాడితో కోళ్ల మృత్యువాత
- ఇటు రోగాల భయంతో చికెన్‌కు తగ్గిన డిమాండ్
- బోసిపోయిన కోళ్ల ఫారాలు
- పెట్టుబడులూ పోయాయంటున్న రైతులు
- అమ్మకాలు లేక చికెన్ షాపుల వెలవెల
- చికెన్ వంటకాల వైపు కన్నెత్తి చూడని మాంసం ప్రియులు
- నాటుకోళ్లు, చేపలు, మటన్‌కు పెరిగిన డిమాండ్
- జిల్లాలో బర్డ్‌ఫ్లూ లేదంటున్న పశుసంవర్థక శాఖ అధికారులు

కల్లూరు/కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కాలంలో కల్లూరు డివిజన్ పరిధిలో గల పలు మండలాల్లో వైరస్‌తో బాయిలర్ కోళ్లు కుప్పలు తెప్పలుగా మృతి చెందాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కల్లూరు, పెనుబల్లి మండల్లాలోని పలు గ్రామాల్లో గల కోళ్ల ఫారాలలో గత నెల 27 నుంచి 28 తేదీల మధ్యన బాయిలర్ కోళ్లు పెద్దసంఖ్యలో మృతి చెందాయి. దీంతో అనేక కోళ్ల ఫారాలు ఖాళీ అయి వెలవెలబోతున్నాయి. కల్లూరు మండల పరిధిలో గల పేరువంచ, నారాయణపురం, పెద్దకోరుకొండి గ్రామాల్లో సుమారు 50 వేలు, పెనుబల్లి మండల కోళ్ల ఫారాలలో మరో లక్ష వరకు బాయిలర్ కోళ్లు మృతి చెందాయి. దీంతో షెడ్లను (ఫారాలు) లీజ్‌కు తీసుకున్న రైతులు లక్షల రూపాయల పెట్టుబడులను కోల్పోయామని లబోదిబోమంటున్నారు.

ఇదిలా వుండగా, ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బాయిలర్ కోళ్లు మృతి చెందడానికి వాతావరణం పరిస్థితులు, కొక్కెర, బ్యాక్టీరియాలే కారణమని, బర్డ్‌ఫ్లూ వ్యాధి లక్షణాలు లేవని పశుసంవర్ధకశాఖ ఖమ్మం జిల్లా అధికారి కె.వెంకటనారాయణ చెబుతున్నారు. 'ఏపీలోని పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ వ్యాధి వ్యాప్తితో అక్కడి జిల్లా అధికార యంత్రాంగంతోపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పశుసంవర్ధక శాఖ తరపున కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నాం.. తెలంగాణ సరిహద్దున ఆంధ్రా ప్రాంతం నుంచి ఎలాంటి కోళ్లు గానీ, దాణా గానీ సరఫరా కాకుండా పశుసంవర్ధక, పోలీసు, రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలతో సమన్వయం చేస్తూ నిఘా ఏర్పాటు చేశాం..' అని ఆయన వివరిస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

మన్నెం శ్రీనివాసరావు, రైతు, పేరువంచ



కోళ్ల పరిశ్రమకు వైరస్ వ్యాధితో తీవ్రంగా నష్టం జరిగింది. కల్లూరు మండలంలోని పేరువంచలో నేను ఎకరం స్థలంలో కోళ్ల షెడ్లను అద్దెకు తీసుకున్నాను. వాటికి ఏడాదికి రూ.5 లక్షలు అద్దె చెల్లించాలి. ఫారంలో 20 వేల బాయిలర్ కోడిపిల్లలను కొనుగోలు చేసి సుమారు 22 రోజుల వరకు పెంచగా వాటి నిర్వహణ నిమిత్తం అన్ని విధాలుగా కలుపుకొని రూ.30 లక్షలు పెట్టుబడి పెట్టాను. మరో 22 రోజుల్లో కోళ్లను మార్కెట్‌కు తరలించాల్సి ఉండగా, అకస్మాత్తుగా వైరస్ సోకి కోళ్లు మృతిచెందాయి. ఈ నష్టాన్ని ఎలా పూడ్చుకోవాలో అర్థం కాని పరిస్థితి. ప్రభుత్వం ఆదుకొని ఆర్థికంగా చేయూతనివ్వాలి.

చికెన్ ప్రియుల్లో ఆందోళన

వైరస్ కాటుతో కోళ్ల రైతులు నష్టాల పాలవుతుంటే, మరోవైపు చికెన్ వ్యాపారులు, ప్రియులు ఆందోళన చెందుతున్నారు. ముక్క లేకుంటే ముద్ద దిగని వారు వైరస్ భయంతో చికెన్‌కు దూరంగా ఉంటున్నారు. దీంతో గత వారం రోజులుగా చికెన్ విక్రయాలు గణనీయంగా పడిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. కొత్తగూడెం పట్టణంలో వినియోగదారులు లేక అనేక చికెన్ షాపులు వెలవెలబోతున్నాయి. చికెన్ షాపులు, హోటల్స్, చికెన్ పకోడి సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో చికెన్ వినియోగం బాగా తగ్గిపోయింది. వివాహాది శుభకార్యాలకు సైతం చికెన్‌ను వినియోగించని పరిస్థితులున్నాయి.

ఇక చికెన్ వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్న వారు.. వ్యాపారం కొనసాగక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గిరాకీ పడిపోవడంతో నాటు కోళ్లు, మటన్, చేపలకు డిమాండ్ పెరుగుతోంది. నాటు కోడి కేజీ రూ.450 నుంచి రూ.500కు పెరిగింది. ఇటీవల సమ్మక్క- సారలమ్మ మినీజాతర ప్రారంభం కావడంతో అధికశాతం మంది భక్తులు నాటుకోళ్లను కొనుగోలు చేసేందుకు పోటీపడటంతో వాటి ధరలు అమాంతం పెరిగిపోయాయి. హోటళ్లలో నాటుకోడి కూరకు మంచి డిమాండ్ ఏర్పడింది. కొత్తగూడెం పట్టణంలోని (మిగతా 6వ పేజీలో)

కూతుళ్ల జాడ తెలియక...

- నర్సింహారావు, కోటమ్మ మృతదేహాలకు 'అన్నం' ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు
- ఎంత ప్రయత్నం చేసినా.. దొరకని కుమార్తెల ఆచూకీ
- చివరి చూపునకు హాజరైన వృద్ధురాలి సోదరి
- విషాదంగా ముగిసిన వృద్ధ దంపతుల చివరి మజిలీ
- హోటల్ యజమాని తీరు వల్లే ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్ నోట్

ఖమ్మం క్రైం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): అందరూ ఉన్నా అనాథల్లా ముగిసింది వారి జీవితం.. ఖమ్మంలో బలవన్మరణానికి పాల్పడ్డ వృద్ధ దంపతుల అంత్యక్రియలు గురువారం అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఖమ్మం నగరంలో బ్యాంకుకాలనీ సమీపంలోని వేణుగోపాలనగర్‌లో నివాసం ఉంటున్న ఏపీలోని గుంటూరు జిల్లా నర్సరావుపేటకు చెందిన నర్సింహారావు, కోటమ్మ దంపతులు మంగళవారం రాత్రి బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే.. అయితే నగరంలో ఒంటరిగా ఉంటున్న వీరి మరణ వార్తను వారి కుమార్తెలకు చేరవేసేందుకు పోలీసులు గత రెండురోజులుగా పలుచోట్ల ప్రయత్నించినా సాధ్యపడలేదు. బంధువులున్నా ఎవరూ పట్టించుకోలేదు.

చివరికి మృతురాలి చెల్లెలు గురువారం ఏపీ నుంచి ఖమ్మం చేరుకోగా టూటౌన్ పోలీసులు ఆమెతో మాట్లాడి (మిగతా 6వ పేజీలో)



భద్రాద్రి రాముడి భక్తులకు ప్రత్యేక యాప్

- అన్ని రకాల సేవలు, వివరాలు ఒకే చోట
- రూపకల్పనలో భద్రాద్రి దేవస్థానం అధికారులు

భద్రాచలం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి ఆలయాన్ని రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకుంటారు. ఈ క్రమంలో భక్తులకు దేవస్థానం కల్పించే సదుపాయాలు, సౌకర్యాలు, సేవలు, ఆలయ సమాచారం తదితర వాటిని పూర్తిస్థాయిలో సమగ్రంగా భక్తులకు అందుబాటులోకి తెచ్చేందుకు దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే దేవస్థానం ఆధ్వర్యంలో వెబ్‌సైట్ ద్వారా భక్తులకు సేవలందిస్తుండగా (మిగతా 6వ పేజీలో)



చెరువులో చనిపోయిన కోళ్లు

ప్రాణాలతో చెలగాటం..

- వైరస్ సోకి చనిపోయిన కోళ్లను చేపలకు మేతగా వేస్తున్నవైనం
- పాల్వంచ మండలం రాజాపురంలో వ్యాపారుల నిర్వాకం
- చేపల చెరువును పరిశీలించిన మత్స్యశాఖ ఏడీ

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వ్యాపారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వైరస్‌తో చనిపోయిన కోళ్లను చేపల మేతకు ఆహారంగా వేస్తున్నారు. ఇది పాల్వంచ మండలంలోని రాజాపురం గ్రామం వద్ద ఓ చేపల వ్యాపారి నిర్వాకం. ఈ చేపల చెరువు నుంచి విపరీతమైన దుర్గంధం వస్తుండగా చుట్టు పక్కల గ్రామస్థులు అధికారులకు సమాచారం ఇచ్చారు. గురువారం మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది సందర్శించి నీటిపై తేలాడుతున్న చనిపోయిన కోళ్లను పరిశీలించారు. వివరాల్లోకి వెళ్తే... పాల్వంచ మండలంలోని రాజాపురం వద్ద కిన్నెరసాని ఒడ్డున ఓ వ్యక్తి రెండు చేపల చెరువులను నిర్మించారు.

ఆంధ్రాకు చెందిన చేపల వ్యాపారులు ఇక్కడ చేపల చెరువులను లీజుకు తీసుకుని నడుపుతున్నారు. గత పదేళ్లుగా ఆంధ్రా చేపల వ్యాపారులు వ్యర్థాలను చేపలకు వేస్తూ పెంచుతున్నారు. పాల్వంచలోని (మిగతా 6వ పేజీలో)

చిన్నారి ఒంటిపై వాతలు



- తాము కొట్టలేదంటున్న అంగన్‌వాడీ టీచర్
- విచారణ చేపట్టిన ఐసీడీఎస్ అధికారులు

7

17న మార్కెట్‌కు సెలవు

ఖమ్మం మార్కెట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు 17న (సోమవారం) లింగమంతుల జాతర సందర్భంగా సెలవు ప్రకటించినట్టు మార్కెట్ సెక్రటరీ ప్రవీణ్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 16న ఆదివారం వారాంతపు సెలవు ఉన్న నేపథ్యంలో సోమవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు సెలవు ఇచ్చినట్టు తెలిపారు. కాగా మార్కెట్‌కు ప్రస్తుతం మిర్చి పంట పోటెత్తుతున్న తరుణంలో ఈనెల 15న శనివారం మిర్చి యార్డులో క్రయవిక్రయాలు యథావిధిగా జరుగుతాయని తెలిపారు.

బాబోయ్ ఎలుకలు...

- చంద్రుగొండ కేజీబీవీలో ఇద్దరు విద్యార్థినులపై దాడి
- ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించిన అధికారులు

6

తల్లాడలో కలకలం

- 'చిలుకూరు' ప్రధాన అర్చకుడిపై దాడి ఘటనలో పాల్గొన్న ఆరుగురిలో నలుగురు ఇక్కడి వారే...
- వీరరాఘవరెడ్డి ప్రచారానికి ఆకర్షితులై 'రామరాజ్యం'లో చేరిక
- అందరూ పేద వర్గాలకు చెందిన వారే...
- నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు



శిరీష



బేబీరాణి



భూక్యా శ్రీను



గోపాలరావు

తల్లాడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి కేసులో తల్లాడ మండలానికి చెందిన నలుగురు నిందితులుగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం కొప్పవరం గ్రామానికి చెందిన కొవ్వూరి వీరరాఘవరెడ్డి స్థాపించిన రామరాజ్యం అనే సంస్థలో తల్లాడ మండలం వెంకట్రాముని తండాకు చెందిన భూక్యా గోపాలరావు, అంజనాపురానికి చెందిన భూక్యా శ్రీను, అంకోలు శిరీష, (మిగతా 6వ పేజీలో)

ఇప్పటికైనా కులగణనలో పాల్గొనండి..

- మేమూ తెలంగాణ బిడ్డలమేనని చాటుకోండి
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లకు మంత్రి పొంగులేటి హితవు
- 3.12 శాతం కుటుంబాలు కులగణనలో పాల్గొనలేదని వెల్లడి



ప్రసంగిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కొణిజర్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రాహుల్‌గాంధీ సూచనల మేరకు రాష్ట్రంలో సంపూర్ణంగా కులగణనను పూర్తి చేశామని, ఇంకా 3.12 శాతం కులగణనలో పాల్గొనలేదని, వారు కూడా పాల్గొనే విధంగా ముఖ్యమంత్రి సూచనలు చేశారని రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొణిజర్ల మండలం కొండ వనమాల గ్రామంలో వత్సవాయి వెంకయ్య, సీతారావమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు బాలాజీ గ్రూప్స్ చైర్మన్ వత్సవాయి రవి ఏర్పాటు చేసిన శ్రీబాలాజీ ఫౌండేషన్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కావచ్చు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, వారి మందీమార్బలం కావచ్చు... ఎవరైనా సరే ఇప్పటికైనా కులగణనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాము కూడా తెలంగాణ బిడ్డలమే, తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నామని చెప్పుకునేందుకైనా వారు కులగణనలో పాల్గొనాలని కోరారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన ప్రభుత్వం రాజకీయం చేసిందే తప్ప, చిత్తశుద్ధితో కులగణన చేయలేదని, ఎస్సీ వర్గీకరణ చేయలేదని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం రెండు నెలలు అయిందని, ఆనాడు పేదోడి ప్రభుత్వం వస్తే మంచి జరుగుతుందని ప్రజలు కోరుకున్నారని, ముఖ్యమంత్రి కూడా నిత్యం ప్రజల కోసమే పని చేస్తే (మిగతా 6వ పేజీలో)

గద్దెలపైకి వనదేవతలు


వన దేవతలను దర్శించుకుంటున్న మంత్రి సీతక్క, పాయం, చందా

- చిందేసిన చిరుమళ్ల జాతర
- వనదేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క
- జనంతో కిక్కిరిసిన తోగ్గూడెం జాతర


బొజ్జాయిగూడెంలో భక్తుల పూజలు

కరకగూడెం/ మణుగూరు టౌన్/ఇల్లెందురూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లా కరకగూడెం మండలం చిరుమళ్ల గ్రామంలోని సమ్మక్క, సారలమ్మ జాతర ఘనంగా జరిగింది. మంగళవారం నుంచి ప్రారంభమైన జాతర బుధవారం ఒక్కపొద్దు, సారలమ్మ, పగిడిద్దెరాజులు గద్దెలపై కొలువు తీరగా.. గురువారం వనదేవత గుట్ట నుంచి పూజారులు భక్తి శ్రద్ధలతో తీసుకొస్తున్న క్రమంలో పడిగిద్దెరాజు మార్గంమధ్యలో వన దేవతకు ఎదురుకోలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బిందెలతో వనదేవతకు నీళ్లారబోసి మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడ నుంచి జన సంద్రంలో వనదేవతను ఆదివాసీ సాంప్రదాయాల నడుమ తీసుకొస్తున్న క్రమంలో ఆలయ ద్వారం వద్ద పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మహిళలు నీళ్ల ఆరబోసి మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడి నుంచి వనదేవతలు ఆలయం వద్దకు రాగానే పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం చుట్టు మూడు సార్లు ప్రదర్శనలు చేసి వన దేవతసమక్క తల్లిని గద్దెలపై కొలువు తీర్చారు.

వన దేవతలను భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాత్రి 1:30 గంటలకు పడిగిద్దెరాజుకు సమ్మక్కతో కన్నుల పండువగా పూజారులు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని భక్తులు చూసి మొక్కులు చెల్లించుకున్నారు. నేడు శుంఖ పండుగ నిర్వహించనున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు మణుగూరు, ఏడూళ్లబయ్యారం, మణుగూరు సీఐలు వెంకటేశ్వర్లు, సతీష్, కరకగూడెం, ఏడూళ్ల బయ్యారం ఎస్ఐలు రాజేందర్, రాజ్ కుమార్, ట్రెయినీ ఎస్ఐ మనీషా ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఎంపీడీవో కుమార్, తహసీల్దార్ నాగప్రసాద్ ఆధ్వర్యంలో తాగునీటి సమస్యలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

భక్తిపారవశ్యంతో ఊగిన తోగ్గూడెం

మండలంలోని తోగ్గూడెం గ్రామంలో గల సమ్మక్క సారలమ్మల దేవాలయం గురువారం జనంతో కిక్కిరిసిపోయింది. ఆలయ ప్రాంగణంలో సాయంత్రం సుంకుజాతర కార్యక్రమాలు కనుల పండువగా నిర్వహించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో ఉన్న మేడారం గ్రామంలో ఉన్న సమ్మక్క, సారలమ్మలను కొలిచేందుకు వెళ్లే ప్రతీ వాహనం ఇక్కడ కాసేపు ఆగి ఇక్కడి వనదేవతలను దర్శించుకోవడం పరిపాటి కావడంతో భక్తులసంఖ్య పెరిగింది. అందుకే ఈ దేవాలయాన్ని మినీ మేడారంగా భావిస్తారు. ఇక్కడ వెలసిన వనదేవతలను స్థానిక ఆదివాసీ గిరిజన కుటుంబాలే కాకుండా గిరిజనేతరులు కూడా తమ ఇలవేల్పుగా వనదేవతలను కొలుస్తున్నారు.

11వ తేదీ నుంచి ఆరంభమైన జాతరను 15 వతేదీ వరకు నిర్వహించనున్నారు. గురువారం ఆలయంలో నిర్వహించిన సమ్మక్క జెండా కర్రలను సుంకులు గద్దెలకు తెచ్చే కార్యక్రమం గిరిజన ఆదివాసీ సాంప్రదాయాల మధ్య తీసుకుని వచ్చారు. కోయ నృత్యాలు, డప్పు వాయిద్యాలు, వనదేవతల శరణు ఘోషల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమం భక్త పారవశ్యంగా జరిగింది. మణుగూరు నుంచే కాకుండా పరిసర మండలాల నుంచి కూడా వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఈ ప్రాంతం అంతా జనంతో నిండిపోయింది. భక్తులు కొందరు పూనకాలతో ఊగిపోయారు. బుధవారం రాత్రి జరిగిన పూజా కార్యక్రమాల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వనదేవతలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పూజారులు పర్యవేక్షించగా వైద్యశాఖ, పోలీసు శాఖ తరుపున సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో బొజ్జాయిగూడెం మినీ మేడారం జాతర

ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం అటవీప్రాంతంలో కొలువై ఉన్న సమ్మక్క-సారలమ్మల మినీ మేడారం జాతర భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. తల్లులను దర్శించుకునేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. ముసలమ్మ బోడు నుంచి సారలమ్మను, చిలకండుగుట్ట నుంచి సమ్మక్కను తీసుకొచ్చి గద్దెలపై ప్రతిష్టించారు. గద్దెల వద్ద అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకునేందుకు మహిళలు బంగారంతో తరలివచ్చారు. మేడారం తరహాలోనే బొజ్జాయిగూడెంలో సమ్మక్క-సారలమ్మలకు పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.


సమ్మక్కను తీసుకొస్తున్న దృశ్యం


అమ్మవార్లను దర్శించుకుంటున్న ఐటీడీఏ పీవో రాహుల్

తల్లుల సేవలో మంత్రి సీతక్క

- అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం, ఎఫ్‌డీసీ చైర్మన్ పొదెం, ఐటీడీఏ పీవో రాహుల్
- ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయిస్తాం: మంత్రి సీతక్క

కరకగూడెం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లా కరకగూడెం మండలంలోని చిరుమళ్లలో జరుగుతున్న సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా గురువారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర వన దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో వన దేవతలకు పట్టువస్త్రాలను సమర్పించి దర్శించుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత వందేళ్లుగా చందా వంశీయులు ఆరాధ్యదైవంగా కొలుస్తున్న సమ్మక్క, సారలమ్మ, వన దేవతలను దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర మాదిరిగానే ఇక్కడ కూడా రెండేళ్లకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు జరుగుతున్న జాతర మహోత్సవం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, నియోజక వర్గ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి, తిరుపతయ్య, చందా సంతోష్, తోలెం నాగేశ్వరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతీ పనికి ఓ రేటు.. లేదంటే లేటు..

- రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి మరక

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 12 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి జోరుగా సాగుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడ ప్రభుత్వ భూములైనా, గ్రామకంఠంలోని ఇళ్లయినా, అనుమతులు లేని ప్లాట్లయినా పచ్చనోట్లు ఇస్తే చాలు పనిపూర్తవుందనే విమర్శలున్నాయి. ఒక్కో అక్రమ రిజిస్ట్రేషన్‌కు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారని సమాచారం. వసూళ్ల కోసం ప్రత్యేకంగా ఓ ఉద్యోగినే కేటాయించారని బాధితులు చెబుతున్నారు.

ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఖమ్మం రూరల్ మండలంతోపాటు, చింతకాని మండలం, ముదిగొండ, కామేపల్లి, కారేపల్లి మండలాలకు భూములు, ఇళ్లు, స్థలాలు, రియల్ వెంచర్ల రిజిస్ట్రేషన్‌లు చేస్తుంటారు. అయితే ఇక్కడ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ కార్యాలయంలో ఒక్కో రిజిస్ట్రేషన్‌కు ఒక్కో రేటు విధించారు. ఇంటికి ఒక రేటు, ప్లాట్లకు ఒక రేటు, భూములకు మరో రేటు చొప్పున వసూలు చేస్తున్నారు. ఇంటి రిజిస్ట్రేషన్‌కు రూ. 50 వేలు కాగా, లేఅవుట్ ప్లాట్లకు రూ.లక్ష వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. చెప్పిన రేటు ప్రకారం ముడుపులు అందకుంటే సదరు రిజిస్ట్రేషన్ కూడా ఆలస్యం అవుతున్నట్లు చెబుతున్నారు.

నగదు వసూళ్లకు ప్రత్యేక ఉద్యోగి?

రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నగదు వసూళ్లకు కార్యాలయంలోని ఓ కిందిస్థాయి ఉద్యోగిని ప్రత్యేకంగా నియమించినట్లు సమాచారం. కార్యాలయంలో పని చేయాల్సిన సదరు ఉద్యోగి పనులు పక్కకు పెట్టి రిజిస్ట్రేషన్లకోసం వచ్చే వారినుంచి చాలా 'వివేకంగా' డబ్బులు వసూలు చేస్తాడనే ప్రచారం సాగుతోంది. అలా వసూలు చేసిన నగదును సాయంత్రం అధికారులకు ముట్టచెప్పిన తర్వాతనే కార్యాలయం నుంచి అడుగు బయట పెట్టాలనే నిబంధన విధించినట్టు తెలిసింది.

ఆమ్యామ్యాలే అధికం..

జనవరి నెలలో ఈ కార్యాలయంలో మొత్తం 612 రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటిద్వారా ప్రభుత్వానికి రూ.2కోట్ల26లక్షల40 వేల ఆదాయం వచ్చింది. రోజుకు సగటున 20 రిజిస్ట్రేషన్లు చేశారు. అయితే ఒక్కో రిజిస్ట్రేషన్‌కు రూ.50వేల చొప్పున రూ.3కోట్ల 6లక్షలు వసూలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. రోజుకు రూ.10లక్షలు లేనిదే అధికారులు ఇంటికి వెళ్లరనే ప్రచారం ఉంది. ఆఫీసు ఖర్చులు రూ.5వేలు, కంప్యూటర్ ఖర్చు రూ.వెయ్యి, కిందిస్థాయి ఉద్యోగికి రూ.వెయ్యి చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయం కంటే అధికారుల ఆదాయమే అధికమనే విమర్శలు ఉన్నాయి. ఈ విషయమై సబ్ రిజిస్ట్రార్ అరుణను వివరణ కోరగా, తమ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లకు సంబంధించి డబ్బులు వసూలు చేస్తున్నారనేది అవాస్తవమని తెలిపారు.



భద్రాద్రి భక్తులకు ప్రత్యేక యాప్

(5వ పేజీ తరువాయి)

ఆ సేవలను ఆధునిక సాంకేతికత సహకారంతో మరింత చేరువ చేసేందుకు మొబైల్‌యాప్ ఎను రూపొందిస్తున్నారు. ఆత్రేయ ఇన్ఫోటెక్ సంస్థ సాంకేతిక సహకారంతో ఈ యాప్‌ను దేవస్థానం అధికారులు రూపొందిస్తున్నారు. దీని ద్వారా భద్రాద్రి దేవస్థానం సమగ్ర సమాచారం భక్తుల అరచేతిలో నిక్షిప్తమై ఉంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. దేవాలయానికి సంబంధించి అన్ని రకాల సేవలు ప్రత్యేక యాప్‌లో భక్తులకు లభిస్తాయి. భద్రాద్రి రామాలయ ప్రాశస్త్యం, దేవస్థానానికి అనుబంధ ఆలయాలు, వాటి విశిష్టత, రూట్‌మ్యాప్ ఉంటాయి. అలాగే ఆలయంలో జరిగే ఆర్జిత సేవల వివరాలు, దర్శన వేళలు, వసతి సౌకర్యాలు, భక్తులకు సదుపాయాలు ఇలా వివిధ రకాల సమగ్ర సమాచారం పొందపర్చనున్నారు. అదేవిధంగా భక్తులకు యాప్‌లోనే ఆర్జిత సేవలకు సంబంధించి ఈ-టికెట్లు కొనుగోలు, వసతి గదుల బుకింగ్, ఉత్సవాల సమయంలో సమగ్ర సమాచారం భక్తులకు అందుబాటులో ఉంచనున్నారు. అలాగే దేవస్థానానికి ఇప్పటికే అందుబాటులో ఉన్న వెబ్‌సైట్ లింక్‌ను యాప్‌లో పొందుపర్చనున్నారు. మరో నెల రోజుల్లో భద్రాద్రి దేవస్థానానికి చెందిన సమగ్ర సమాచారం యాప్ సిద్ధం కానున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే అధికారులు యాప్ తయారీలో నిమగ్నమయ్యారు. దీని ద్వారా భక్తులకు దేవస్థానం సేవలు సౌకర్యాలు ఆన్‌లైన్ డిజిటలైజేషన్ విధానం పూర్తి పారదర్శకంగా అందుబాటులోకి వస్తుందని దేవస్థానం వర్గాలు పేర్కొంటున్నాయి.


వస్త్రాల సేకరణకు డిజిటలైజేషన్ కౌంటర్

ప్రాణాలతో చెలగాటం..

(5వ పేజీ తరువాయి)

మార్కెట్లో ఉన్న చికెన్‌సెంటర్లలోని యజమానులతో మాట్లాడుకుని ప్రతి రోజు వ్యర్థాలను తీసుకెళ్తుంటారు. ఇప్పుడు బర్డ్ ఫ్లూ వైరస్ వల్ల మృతిచెందిన కోళ్లను వ్యానులో తీసుకొచ్చి ఇక్కడి చేపల చెరువులో వేస్తున్నారు. చేపల మేతకు వాడుతున్నారు. చనిపోయిన కోళ్ల చెరువులో వేయడం వల్ల దుర్గంధం వెదజల్లుతోంది. చుట్టు పక్కల ప్రజలు దుర్గంధాన్ని తట్టుకోలేకపోతున్నారు. ఒక వైపు చికెన్ తినవద్దని ప్రభుత్వం, అధికారులు హెచ్చరిస్తుండగా.. ఇక్కడ మాత్రం యథేచ్ఛగా చనిపోయిన కోళ్లను చేపల చెరువులో వేయడంతో ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా, రాజాపురం వద్ద ఉన్న చేపల చెరువును మత్స్యశాఖ ఏడీ ఇంతియాజ్ సందర్శించారు. చేపల చెరువులో వైరస్ సోకిన కోళ్లను వేయడం వల్ల చేపలకు కూడా వైరస్ సోకుతుందన్నారు. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మానవత్వం చాటుకున్న పాయం

బూర్గంపాడు, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం తన ఔదార్యాన్ని చాటుకున్నారు. బూర్గంపాడు మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో గురువారం ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇరువురికి గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే ప్రమాదాన్ని గమనించి తన వాహనశ్రేణిని నిలిపి కారులో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు.

20న ఛలో హైదరాబాద్

జూలూరుపాడు, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు కోసం ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో 20న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామయ్యలు పిలుపునిచ్చారు. గురువారం జూలూరుపాడులో వారు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

కూతుళ్ల జాడ తెలియక..

(5వ పేజీ తరువాయి)

మృతదేహాలను స్వగ్రామం పంపేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అయితే వారికి అక్కడ ఎవరూ లేరని, ఉన్నా రారని చెప్పడంతో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి అన్నం ఫౌండేషన్ నిర్వాహకుడు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మృతురాలి సోదరి సమక్షంలో గురువారం బల్లేపల్లి వైకుంఠధామంలో అంత్యక్రియలు నిర్వహించారు.వృద్ధ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉండగా వారు వివాహాలు చేసుకుని వెళ్లిపోయారు. ప్రస్తుతం వారు ఎక్కడుంటున్నారో బంధవులకు కానీ, కుటుంబసభ్యులకు కానీ తెలియదని మృతురాలి సోదరి పోలీసులకు వివరించారు. దీంతో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసినట్లు టూటౌన్ సీఐ బాలకృష్ణ తెలిపారు.

హోటల్ యజమాని తీరు వల్లే..

తమ మరణానికి కారణాలను వివరిస్తూ నర్సింహారావు సూసైడ్ నోట్ రాశాడు. దాన్ని టూటౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ ఉత్తరంలో రాసినదాని ప్రకారం .. బతుకుదెరువు కోసం ఖమ్మం నగరానికి వచ్చిన నర్సింహారావు గతంలో బైపాస్‌రోడ్డులోని ఓ హోటల్‌లో పనిచేశాడు. అక్కడ యజమానిపై నమ్మకంతో తాను పనిచేయగా వచ్చిన నగదును కొంత కుటుంబ అవసరాలకు ఉంచుకొని, సుమారు రూ.2లక్షలపైగా డబ్బును అతడి వద్దే దాచిపెట్టుకున్నాడు. ఈ క్రమంలో ఆరోగ్యం బాగోలేకపోవడంతో ఆ హోటల్‌లో పని మానేశాడు. తరువాత తాను దాచుకున్న డబ్బు కోసం హోటల్ యజమానిని పలుమార్లు అడిగినా అతడు తనచుట్టూ తిప్పుకున్నాడే తప్ప డబ్బులు ఇవ్వలేదు. 'రేపు.. మాపు' అంటూ మాటలు చెప్పాడే కానీ డబ్బులు ఇవ్వలేదు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ చివరికి చావే దిక్కని నిర్ణయించుకొని నర్సింహారావు భార్యను హత్యచేసి తానూ ఆత్మహత్యకు పాల్పడినట్టు సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నట్టు టూటౌన్ సీఐ బాలకృష్ణ తెలిపారు.

కాగా వీరి మరణంలో సదరు హోటల్ యజమాని పాత్ర ఎంత ఉందనే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విచారణ చేస్తున్నట్టు సీఐ తెలిపారు.


అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

బాబోయ్ ఎలుకలు..

- చంద్రుగొండ కేజీబీవీలో ఇద్దరు విద్యార్థినులపై దాడి
- ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించిన అధికారులు
- గోప్యంగా ఉంచిన స్పెషల్ ఆఫీసర్
- వసతులు లేక విద్యార్థినుల అవస్థలు

చంద్రుగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ) ఎలుకలు కొరకటంతో ఇద్దరు పదో తరగతి చదువుతున్న విద్యార్థినులు గాయాలపాలయ్యారు. ఈ ఘటన గత మంగళవారం రాత్రి జరగగా, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గోప్యంగా ఉంచారు. అయితే ఈ విషయం బయటకు పొక్కడంతో గురువారం ఎంఈవో సత్యనారాయణ బాధిత విద్యార్థులను పరామర్శించారు. స్వచ్ఛిత, గోపిక అనే విద్యార్థినులు పై అంతస్తులో నిద్రిస్తుండగా ఎలుకలు కరిచాయని, గాయపడిన వారికి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించడం జరిగిందని ఎంఈవో తెలిపారు. ఇటువంటి ఘటనలు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్‌ను ఆదేశించామని, జరిగిన ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిక పంపుతామని తెలిపారు.


ఈ కస్తూర్బా పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్‌వరకు 310 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. ఒక పక్క దోమలు మరో పక్క కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పారిశుధ్యం లోపించి పరిసరాలు దుర్వాసన వెదజల్లుతున్నాయి. హాస్టల్ గదుల కిటికీలకు దోమల మెష్‌లు లేకపోవటంతో ఎలుకలు, దోమలు రాజ్యమేలుతున్నాయి. అలాగే నింబధనల మేరకు విద్యార్థులకు ఆహార పదార్థాలు అందించటంలేదనే ఆరోపణలున్నాయి. పాఠశాలలోని దుస్థితిని స్థానికులు ఉన్నతాధికారుల దృష్టికి పలు మార్లు తీసుకుపోయారు. అదనపు కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలున్నా.. అమలు జరిగిన దాఖలాలు లేవు. ఇటీవల పాఠశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేసిన సమయంలో కూడా విద్యార్థులకు నిబంధనల ప్రకారం ఆహారం అందించటంలేదని తేలింది. అయినా ఎలాంటి చర్యలు లేవు.

పౌల్ట్రీ పల్టీ

(5వ పేజీ తరువాయి)

ప్రధాన చికెన్‌షాపుల్లో గతంలో రోజుకు 5నుంచి 6 క్వింటాల వరకు విక్రయించే వారు. ఇప్పుడు క్వింటా, క్వింటాన్నర వరకు విక్రయించడానికే ఇబ్బందులు పడుతున్నామని వ్యాపారులు చెబుతున్నారు. సిద్దిపేట, వరంగల్, హైదరాబాద్ ప్రాంతాల నుంచి కోళ్లను తీసుకొస్తున్నప్పటికీ వినియోగదారులు చికెన్ కొనడానికి ఇష్టపడటం లేదని వ్యాపారులు చెబుతున్నారు. ఇదిలావుండగా, ఏపీలో బర్డ్‌ఫ్లూ ప్రబలిన నేపథ్యంలో అక్కడి నుంచి కోళ్లను, కోడిగుడ్లను తీసుకురాకుండా సరిహద్దుల్లో పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. దీంతో ఏపీ నుంచి నుంచి కోళ్ల రవాణా నిలిచిపోయినప్పటికీ వైరస్ భయంతో చికెన్ అంటేనే జనం భయపడుతున్నారు.

వ్యాపారం పూర్తిగా పడిపోయింది



శ్రీనివాస్, చికెన్ షాపు యజమాని, కొత్తగూడెం

కోళ్లకు వైరస్ వస్తుందని ప్రచారం జరగడంతో చికెన్ విక్రయాలు సగానికి పైగా పడిపోయాయి. వినియోగదారులు చికెన్‌ను కొనేందుకు జంకుతున్నారు. నేను రోజుకు ఐదు క్వింటాల చికెన్ అమ్మేవాడిని. ఇప్పుడు క్వింటన్నర మాత్రమే అమ్ముతున్నా. మన వద్ద వైరస్ ప్రభావం లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో వదంతుల వల్ల జనం చికెన్ కొనడానికి ముందుకు రావడం లేదు.

బ్యాలెట్ పేపర్ ముద్రణకు కొటేషన్లు అందించండి

ఖమ్మంకలెక్టరేట్, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల కోసం బ్యాలెట్ పేపర్ ముద్రణకు ఆసక్తికలిగినప్రింటింగ్‌ప్రెస్ యజామాన్యాలు ఫిబ్రవరి 17లోగా సీల్డ్ కొటేషన్లు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్ కోరారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం బ్యాలెట్ పేపర్లను ముద్రించేందకు ఆసక్తికలిగిన ప్రింటింగ్ ప్రెస్ వారి వివరాలు, రోజువారి ముద్రణ సామర్థ్యం వివరాలతో ఫిబ్రవరి17లోగా మధ్యాహ్నం 2గంటల లోపు ముఖ్యకార్యనిర్వాహణ అధికారి జిల్లాపరిషత్ ఖమ్మంలో సీల్డ్ కొటేషన అందించాలన్నారు.

ఇప్పటికైనా కులగణనలో పాల్గొనండి..


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి

(5వ పేజీ తరువాయి)

మంచిదో అని తాపత్రయ పడుతున్నారన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో మొదట విడతలోనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి రైతు భరోసా వస్తుందన్నారు. వానకాలం పంటకు ఇచ్చిన విధంగా యాసంగిలో కూడా బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమిలేని పేద వాడికి రూ. 12వేలు రెండు విడతల్లో ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా మాజీ ఎంపీపీ గోసు మధు, మాజీ మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మునిసిపల్ మాజీ చైర్మన్ సూతగాని జయపాల్, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డే నారాయణరావు, నాయకులు సూరంపల్లి రామారావు, ఆత్మకమిటి చైర్మన్ కోసూరి శ్రీనువాసరావు, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, రాయల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొణిజర్లలో ఇటీవల వివాహం జరిగిన దొండపాటి వేణు, సౌమ్యను మంత్రి పొంగులేటి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో కొనకంచి మోష తల్లి అయిన రోజమ్మ ఇటీవల మృతి చెందటంతో కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు.

తల్లాడలో కలకలం

(5వ పేజీ తరువాయి)

నారయ్యబంజరకు చెందిన బానోతు బేబీ రాణి సభ్యులుగా ఉన్నారు. రామరాజ్య స్థాపనకు సహకరించాలని, తన సైన్యానికి ఆర్థికసాయం చేయాలని, చిలుకూరు బాలాజీ ఆలయాన్ని తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల ఏడున వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో 20 మంది రామరాజ్యం సభ్యులు మూకుమ్మడిగా ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిచేశారు. ఈ దాడి విషయమై చిలుకూరు ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ ఎంజీ సౌందర్‌రాజన్ ఫిర్యాదు మేరకు మోహినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ కేసులో తల్లాడ మండలానికి చెందిన భూక్యా గోపాలరావు, భూక్యా శ్రీను, అంకోలు శిరీష, బానోతు బేబీరాణిలను నిందితులుగా పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు. హిందూ ధర్మరక్షణ, భావజాల వ్యాప్తి, తాను స్థాపించిన రామరాజ్యం సంస్థ ధ్యేయమని వీరరాఘవరెడ్డి చేపట్టిన ప్రచారానికి నలుగురు ప్రభావితం అయ్యారు. సంస్థలో పని చేస్తే నెలవారి భృతి కూడా ఉంటుందని తెలియడంతో భక్తి, భుక్తి దక్కుతాయనే ఆశతో నలుగురు రామరాజ్యం సంస్థలో చేరి సంవత్సరకాలంగా సంస్థ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్టు స్థానికులు తెలిపారు. వీరిలో వెంకట్రామునితండాకు చెందిన భూక్యా గోపాలరావు పదోతరగతి వరకు చదువుకొని వ్యవసాయ పనులు చేసేవాడు. అవివాహితుడు. అంజనాపురానికి చెందిన భూక్యా శ్రీను టైలర్ వృత్తితోపాటు ఎలక్ట్రీషియన్‌గా పనిచేసేవాడు. అంకోలు శిరీష కుల వృత్తి అయిన వెదురు అల్లికల ద్వారా జీవనోపాధి పొందుతూ విశ్వకర్మ గ్రూపులీడర్‌గా ఉంది. బానోతు బేబీరాణి రేషన్‌షాపు డీ లర్. గ్రామీణ ప్రాంతానికి చెందిన వీరంతా రామరాజ్యం సంస్థ కార్యకలాపా ల్లో చురుగ్గా పాల్గొంటూ కేసులో ఇరుక్కోవడం చర్చనీయాంశంగా మారింది.

డిగ్రీ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవం

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదవాగుప్రాజెక్టులో గల గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి సరోజినినాయుడు చిత్రపటానికి పూలమాలలు వేశారు. పలువురు మాట్లాడుతూ సరోజిని నాయుడిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థినిలు ఉన్నతస్థాయికి చేరాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సింధుశ్రీ, ఎం.అరుణ, భవాని, ఉమా, సుధా రాణితో పాటు పలువురు పాల్గొన్నారు.

చిన్నారిపై ఒంటిపై వాతలు

- తాము కొట్టలేదంటున్న అంగన్‌వాడీ టీచర్, ఆయా
- వారే కొట్టారని కుటుంబ సభ్యుల ఆరోపణ
- విచారణ చేపట్టిన ఐసీడీఎస్ అధికారులు

ఖమ్మం ఖానాపురం హవేలి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఓ అంగన్‌వాడీ కేంద్రానికి చెందిన నాలుగేళ్ల చిన్నారిని వాతలు వచ్చేలా కొట్టిన ఘటన వివాదాస్పదమైంది. ఖమ్మం అర్బన్ ప్రాజెక్టు గోపాలపురం సెక్టార్ పరిధిలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన ఓ బాలిక మధ్యాహ్నం తరువాత ఇంటికి వెళ్లింది. అయితే పాప ఒంటి నిండా కర్రతో కొట్టిన వాతలు కనిపించడంతో కుటుంబ సభ్యులు అంగన్‌వాడీ టీచర్, ఆయాలే ఈ పని చేశారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. అయితే తాము చిన్నారిని కొట్టలేదని అంగన్‌వాడీ టీచర్, ఆయా తెలిపారు. దాంతో వ్యవహారం వివాదాస్పదమైంది. ఈ విషయంపై గురువారం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విచారణ నిర్వహించారు.

ఖమ్మం నగరంలోని గోపాలపురం సెక్టార్‌లోని గోపాలపురం అంగన్‌వాడీ కేంద్రం-1లో బుధవారం ఉదయం సమీపంలో ఉన్న ఓ కుటుంబానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లింది. ఈ సమయంలో కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్, ఆయాలు అందుబాటులోనే ఉన్నారు. అయితే మధ్యాహ్నం తరువాత ఆ చిన్నారి ఇంటికి వెళ్లగా చిన్నారి ఒంటిపై వాతలు ఉండటం గమనించిన కుటుంబ సభ్యులు అంగన్‌వాడీ టీచర్, ఆయాలను నిలదీశారు.

తమ పాపను ఎందుకు కొట్టారని ఆందోళనకు దిగారు. అయితే తాము బాలికను కొట్టలేదని బుధవారం పాపతో పాటు మరో 10మంది చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్నారని, తాము కొడితే వారికి తెలుస్తుందని, కావాలంటే వారిని అడగండని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

అయినా వినకుండా సదరు కుటుంబ సభ్యులు ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో గోపాలపురం సెక్టార్ సూపర్‌వైజర్ కోటేశ్వరి అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి వివరాలు సేకరించి సీడీపీవోకు పంపినట్లు తెలిసింది. ఈ క్రమంలో గురువారం సంబంధిత కుటుంబ సభ్యులు అంగన్‌వాడీ కేంద్రానికి చేరుకొని టీచర్, ఆయాలతో కొడవకు దిగినట్లు తెలిసింది.

ఈ ఘటనపై సదరు అంగన్‌వాడీ టీచర్ లక్ష్మిని వివరాలు కోరగా, సదరు పాప తమ సెంటర్‌కు నాలుగు రోజుల నుంచే వస్తోందని తెలిపారు. బుధవారం అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన పాప మిగిలిన పిల్లలతో కలిసి కూర్చొని మధ్యాహ్నం తరువాత ఇంటికి వెళ్లిందన్నారు. ఆ తరువాత ఏం జరిగిందో తెలియదని, సాయంత్రం కుటుంబ సభ్యులు వచ్చి తమ పాపను ఎందుకు కొట్టారని గొడవకు దిగారని తెలిపింది. వాతలు వచ్చేలా కొడితే సెంటర్‌లో ఉన్న మిగిలిన చిన్నారులకు తెలియకుండా ఉంటుందా అన్నారు.

ఇదిలా ఉండగా సదరు పాప తల్లిదండ్రులతో తమకు గతంలో ఓ విషయంలో చిన్న గొడవ జరిగిందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు ఇదంతా చేస్తున్నారని టీచర్ లక్ష్మి తెలిపింది. ఈ ఘటనపై సూపర్‌వైజర్ కోటేశ్వరిని వివరణ కోరగా, ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సీడీపీఓకు తెలిపామని వెల్లడించారు. సంఘటన పూర్తి స్థాయిలో వివరించామని అన్నారు. మధ్యాహ్నం పాప ఇంటికి వెళ్లిన తరువాత ఏమి జరిగిందో తమకు తెలియదని అన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం: కూనంనేని



సమావేశంలో మాట్లాడుతున్న కూనంనేని

పాల్వంచటౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సీపీఐ సిద్ధంగా ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం కేఎస్ పీ రోడ్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో పార్టీ జిల్లా సమితి సభ్యుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై గౌరవం లేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని ఆరోపించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా గుర్తు వచ్చేది ఎర్రజెండానే అని, సమసమాజ స్థాపన, సోషలిస్ట్ రాజ్యమే సీపీఐ లక్ష్యమన్నారు. సీపీఐ శత వసంతోత్సవాలు పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణానికి నాంది కావాలని పిలుపునిచ్చారు. మావోయిస్టులను 2026 మార్చి వరకు లేకుండా చేస్తామని అమిత్‌షా ప్రకటన వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, సరెడ్డి పుల్లారెడ్డి, నాయకులు సలీం, సారయ్య, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మికుమారి, నరాటి ప్రసాద్, శ్రీనివాస్, ఎల్లయ్య, శంకర్, పాల్వంచ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ క్రీడల్లో మణుగూరు విద్యార్థి ప్రతిభ

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని రామంతపూర్ జెఎన్‌జీ పాలిటెక్నిక్ కాలేజీలో ఈనెల 11,12 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో మణుగూరు పాలిటెక్నిక్ కాలేజి విద్యార్థి ఆర్ ప్రశాంత్ ట్రిపుల్ జంప్‌లో ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నాడు. సౌత్ జోన్ క్రీడలకు ప్రశాంత్ ఎంపికయ్యాడు. మణుగూరు పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపల్ నాగమణి నాయక్ అ ధ్యాపక బృందం విద్యార్థిని అభినందించారు. భవిష్యత్‌లో అత్యున్నత ప్రతిభను కనబర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

మూడు చెక్‌పోస్టుల ఏర్పాటు


వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఇతర రాష్ట్రాల్లో హెలీ ప్రాథోజెనిక్ ఏవీయన్ ఇన్ ఫ్లూయెంజా కేసులు నమోదుఅవుతున్న నేపధ్యంలో దాని వ్యాప్తిని నిరోధించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లాకు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి కోళ్ల దిగుమతి అరికట్టేందుకు అశ్వారావుపేట, దమ్మపేట మండలం అల్లిపల్లి, చర్ల మండల తెగడ వద్ద పశుసవంర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ముమ్మర తనిఖీ చేసి కోళ్ల గుడ్ల వాహనాలు వస్తుంటే వాటిని వెనక్కి పంపిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పౌల్ట్రీ ఫాంలను నిరంతరం పర్యవేక్షించడానికి ఆర్‌ఆర్‌టీ (రాపిడ్ రెస్పాన్స్ టీం) బృందాలను ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ బృందాల్లో ఒక డాక్టర్, పారామేట్ హెల్పర్ వీరు ప్రతి గ్రామంలోని పౌల్ట్రీ ఫాంలను నిరంతరం పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. జిల్లాలో అన్ని పౌల్ట్రీ ఫాం నిర్వాహకులకు వైరస్ రాకుండ తీసుకోవాల్సి ముందస్తు జాగ్రత్తలపై తగు సూచనలు ఇప్పటికే చేసి ఉన్నామని తెలిపారు. జిల్లాలో కోళ్లకు ఏదైన సమస్య ఉంటే పశు సంవతర్ధశాఖాధికారులు లేదా డాక్టర్‌కు వెంటనే తెలియచేయాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం





దుమ్ముగూడెం ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): లారీ డ్రైవరు నిర్లక్ష్యానికి రెండు నిండు ప్రాణాలు గాల్లో కలిశాయి. ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడమే కాకుండా కొంతదూరం వాహనంతోపాటు ఇద్దరు వ్యక్తుల్ని ఈడ్చుకెళ్లింది. దీంతో ద్విచక్రవాహనదారులు ఇరువురూ ప్రమాదస్థలంలోనే ప్రాణాలొదిలారు. మండల పరిధి బైరాగులపాడు వద్ద ఆర్ అండ్‌బీ ప్రధాన రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సుజ్ఞానపురానికి చెందిన భూక్యా హరిబాబు(40), భూక్యా సోమ్లా (37)లు ప్రమాదస్థలంలోనే మృతిచెందారు. వీరివురూ చుంచుపల్లి మండలంలో జరుగుతున్న ఒక అశుభ కార్యానికి బయల్దేరగా మార్గ మధ్యలో ప్రమాదం జరిగింది. ఇద్దరు మృతిచెందిన తర్వాత కూడా ఎటువంటి పశ్చాత్తాపం లేకుండా వారిపై నుంచి ఎక్కించి ముందుకు వెళ్లేందుకు లారీ డ్రైవరు ప్రయత్నించాడని ప్రత్యక్ష సాక్షి తెలిపారు. లారీ డ్రైవరు మద్యం మత్తులో ఉన్నట్లు తెలుస్తోండగా, పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లారీ చర్ల వైపు వెళ్తోండగా, ద్విచక్రవాహనం భద్రాచలం వైపు ప్రయాణిస్తోంది. మృతుడు హరిబాబుకు భార్య ఇద్దరు పిల్లలుండగా, సోమ్లాకు నలుగురు ఆడపిల్లలు. సంఘటనా స్థలంలో హరిబాబు కొడుకు తీవ్రంగా రోదించడం అందర్నీ కంటతడి పెట్టించింది. ఒకే రోజు ఇద్దరు వ్యక్తులు చనిపోవడంతో సుజ్ఞానపురంలో విషాదచాయలు అలుముకున్నాయి.

ప్రధాన రహదారిపై ఆందోళన

బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంతోపాటు, లారీల వేగాన్ని నియంత్రించాలని, కోరుతూ సుజ్ఞానపురం, జెడ్‌వీరభద్రారం గిరిజనులు భద్రాచలం-చర్ల ప్రధాన రహదారిపై రామచంద్రాపురం అడ్డరోడ్డు సమీపంలో గంటకు పైగా రాస్తారోకో చేశారు. ఈనెల 12న జెడ్‌వీరభద్రారానికి చెందిన కొమరం రాంబాబు సైతం చర్ల మండలంలో లారీ ఢీకొట్టడంతో మృతిచెందాడు. రెండు రోజుల వ్యవధిలో లారీలు ఢీకొట్టడంతో ముగ్గురు వ్యక్తులు మరణించడంతో ఆగ్రహించిన రెండు గ్రామాల ఆదివాసీలు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. తహసీల్దార్ అశోక్‌కుమార్, సీఐ అశోక్ అక్కడకు చేరుకొని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.


ఆందోళన నిర్వహిస్తున్న ఆదివాసీలు

గ్రానైట్ అంతర్జాతీయ ఎగ్జిబిషన్ సందర్శన


పరికరాలను పరిశీలిస్తున్న రాయల

ఖమ్మం ఖానాపురం హవేలీ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బెంగుళూరులో జరుగుతున్న గ్రానైట్ ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌ను గురువారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు. గ్రానైట్ పాలిషింగ్ బిట్లకు సంబంధించిన వస్తువులను పరిశీలించి వాటి వివరాలను తెలుసుకున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే గ్రానైట్ ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్‌కు వివిధ దేశాలు, రాష్ట్రాలకు సంబంధించిన గ్రానైట్ పరిశ్రమల, క్వారీల యజమానులు, బయ్యర్లు, హాజరై వారివారి ఉత్పత్తులను ప్రదర్శిస్తారు. నూతన గ్రానైట్ కటింగ్, పాలిష్ మిషన్లకు సంబంధించిన పరికరాలను ప్రదర్శిస్తారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గ్రానైట్ స్లాబ్, టైల్స్ అసోషియేషన్ నాయకులు పాల్గొన్నారు.

సమృద్ధిగా యూరియా: వ్యవసాయ అధికారి

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా యాసంగి వరి సాగు జోరందుకుంది. ఈ నేపథ్యంలో పంట ఏపుగా పెరగడానికి తగిన మోతాదులో యూరియా అవసరం ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో సాగుకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాకు యాసంగి పంట కాలంలో 65,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉన్నది. ఇప్పటి వరకు 58056 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లఆలో పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారి పుల్లయ్య తెలిపారు. ఈ సీజన్‌లో యూరియాకు ఉన్న డిమాండ్‌ను ముందుగానే గమనించి నిల్వలను దిగుమతి చేసుకున్నామన్నారు. ప్రతీ సొసైటీలో యూరియా అమ్మకాలను వ్యవసాయ అధికారులు గమనిస్తూ, ముందుగానే యూరియాను నిల్వ చేశారన్నారు. కాగా సెలవు దినాలలో కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా అమ్మకాలు కొనసాగించాలని వ్యవసాయ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఈ పోస్ మిషన్ల ద్వారా మాత్రమే యూరియా అమ్మకాలు జరిగేలా వ్యవసాయ అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు.

క్రైం సమాచారం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కారేపల్లి ఫిబ్రవరి13:(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సీతారాంపురం గ్రామసమీపంలో గురువారం కారు బోల్తా పడినసంఘటనలో దేరంగుల సాయి (30)అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల కధనం ప్రకారం ఇల్లెందు పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దేరంగుల పోశం కుమారుడు సాయి, మరోఇద్దరు కారులో ఖమ్మంనుంచి ఇల్లెందు వస్తుండగా సీతారాంపురం దాటిన తరువాత కారు రోడ్డుపక్కన పల్టీ కొట్టింది. దీంతో సాయి మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. గాయపడినవారిని స్థానికులు ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుకున్న పోలీసులు సంఘనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

ఆటోను ఢీకొన్న ట్రాక్టర్

ఒకరి మృతి.. ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలు

పెనుబల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కూలీలతో వెళ్తున్న ఆటోను ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలైన సంఘటన గురువారం మండలంలోని కారాయిగూడెం సమీపంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కందిమళ్ల బంజర గ్రామానికి చెందిన 13మంది కూలీలు ఆటోలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో మొక్కజొన్న వెన్ను తీసే పనికి వెళ్తుండగా కారాయిగూడెం గ్రామం దాటిన తర్వాత నాయకులగూడెం వైపు నుంచి కారాయిగూడెం వెళ్తున్న ట్రాక్టర్ ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తుమ్మలపల్లి మురళీకృష్ణ(28), బత్తుల వెంకమ్మ, కంపా మారమ్మలకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని పెనుబల్లి ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మురళీకృష్ణ మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన వెంకమ్మ, మారమ్మలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ పరామర్శించారు. అనంతరం వీరిని మెరుగైన వైద్యం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

యువకుడి ఖాతా నుంచి రూ.70వేలుమాయం

జూలూరుపాడు, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): యువకుడి ఖాతాలో నుంచి రూ. 70వేల నగదును సైబర్ నేరగాళ్లు మాయం చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనపై గురువారం జూలూరుపాడు గ్రామానికి చెందిన మల్కం మహేష్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. యువకుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జూలూరుపాడు ఎస్‌బీఐలో తనకు ఖాతా ఉందని, దానిలో రూ. 81వేలు ఉండగా జనవరి 2వ తేదీన రూ. 11వేలను జూలూరుపాడులోని ఓ వినియోగదారుల సేవా కేంద్రంలో డ్రా చేసినట్లు తెలిపారు. ఇంకా తన ఖాతాలో రూ. 71వేలు ఉన్నట్లు తెలిపారు. గురువారం పని నిమిత్తం కొత్తగూడెం వెళ్లగా ఖాతాలో నుంచి రూ. 2వేల నగదును తీసుకునేందుకు వినియోగదారుల సేవా కేంద్రానికి వెళ్లానన్నారు. అక్కడ నిర్వాహకుడు తన ఖాతాలో అంతా డబ్బులు లేవని రూ. 209లు మాత్రమే ఉన్నట్లు చెప్పాడు. దీంతో గురువారం జూలూరుపాడులోని ఎస్‌బీఐకి వెళ్లి స్టేట్‌మెంట్ తీపించగా గుర్తుతెలియని వ్యక్తులు తన ఖాతాలో నుంచి 14 సార్లు నగదును డ్రా చేసినట్లు ఉందని తెలిపారు. ఈ సంఘటనపై చుంచుపల్లిలోని సైబర్‌క్రైం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు.

ఆలస్యంగా పాఠశాలకు వచ్చారని.. ఎండలో నిలబెట్టిన ఉపాధ్యాయులు

బూర్గంపాడు, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): స్కూలుకి ఆలస్యంగా వచ్చినందుకు ముగ్గురు విద్యార్థులను స్కూల్ యాజమాన్యం పాఠశాలలోకి అనుమతించకకుండా గేటు బయట నిలబెట్టిన ఘటన గురువారం మోరంపల్లిబంజర గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ప్రకారం.. బూర్గంపాడు మండల పరిధిలోని మోరంపల్లిబంజర గ్రామంలో గల ఓ ప్రవేటు పాఠశాలలో అదే గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు గురువారం పాఠశాలకు 10నిమిషాలు ఆలస్యంగా వెళ్లారు. దీంతో పాఠశాల యాజమాన్యం విద్యార్థులను లోపలికి అనుమతించకుండా ప్రధాన గేటు ఎదుట నిలిపివేశారు. ఇదేమిటని ప్రశ్నించిన తల్లిదండ్రులతో విద్యార్థులు సమయం పాటించాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పాఠశాలలోకి అనుమతించం.. ఇంటికి తీసుకెళ్లి.. మళ్లీ రేపు పంపించండి అని పాఠశాల యాజమాన్యం తెలిపినట్లు బాధిత తల్లిదండ్రులు తెలిపారు. విషయాన్ని ఎంఈవో దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన పాఠశాల యాజమాన్యం రెండు గంటల తర్వాత పాఠశాలలోకి అనుమతించినట్లు తెలిపారు. యాజమాన్యం తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దోపిడీ దొంగల కోసం ప్రత్యేక బృందాలు

వైరా, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వైరాలో సర్వే పేరుతో బుధవారం పట్టపగలే దోపిడీకి పాల్పడిన దొంగలను పట్టుకొనేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటుచేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఈ దోపిడీ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. వైరా ఏసీపీ ఎంఏ.రెహ్మాన్ పర్యవేక్షణలో వైరా సీఐ ఎన్.సాగర్ ఆధ్వర్యంలో తల్లాడ, వైరా, కొణిజర్ల ఎస్ఐలు బి.కొండల్‌రావు, వంశీకృష్ణ భాగ్యరాజ్, జి.సూరజ్ అలాగే శిక్షణ ఎస్ఐలతో పలు పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. అలాగే ఖమ్మం క్లూస్‌టీం బృందం, క్రైమ్ పోలీసులు ఈ కేసు ఛేదనలో భాగస్వాములయ్యారు. గత కొన్నిరోజుల నుంచి ప్రభుత్వం వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుకు నిర్వహిస్తున్న కుటుంబ సర్వేలను ఈ దోపిడీ దొంగలు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. వైరా మునిసిపాలిటీ 9వ వార్డు లీలాసుందరయ్యనగర్‌లో ఒంటరి వృద్ధురాలైన శీలం వెంకట్రావమ్మ బాధితురాలిగా మిగిలింది. ఆమె కుమారుడు శీలం యుగంధర్‌రెడ్డి, కొత్తగూడెంలోని పాలిటెక్నిక్ కాలేజీలో విధులకు, కోడలు లలిత స్థానిక ప్రైవేట్ స్కూల్‌లో టీచర్ విధులకు వెళ్లిన తర్వాత నలుగురు అగంతకులు ఒక తెల్లకారులో వచ్చి సర్వే అధికారులుగా నమ్మించి ఆమె వెనుదిరగ్గానే నిర్బంధించి దాడిచేసి రూ.15లక్షల విలువైన 18తులాల బంగారు ఆభరణాలను దోచుకొని వచ్చిన కారులోనే ఉడాయించారు. ఈ సంఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. పట్టపగలే జరిగిన ఈ దోపిడీని ఛేధించేందుకు పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా చర్యలు చేపట్టారు. సీపీ ఆదేశాల మేరకు పోలీసు బృందాలు గాలింపు చేపట్టాయి. ఈ కారు వెళ్లిన రూట్లో పలుచోట్ల ఉన్న సీసీ కెమెరాల ద్వారా దొంగలు ఉపయోగించిన కారు వీడియోలను సేకరించారు. అగంతకులు కొణిజర్ల మీదుగా ఖమ్మం వైపు పరారైనట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. కారు నెంబర్ ప్లేట్ స్పష్టంగా కన్పించకుండా పసుపు, కుంకుమ రాసి తెలివిగా వ్యవహరించారు. అయితే కన్పిస్తున్న అక్షరాల ఆధారంగా కారు ఆనవాలు కనిపెట్టేందుకు రవాణాశాఖ నుంచి సమాచారం కోసం పోలీసులు వేచి చూస్తున్నారు. మొత్తంగా సాధ్యమైనంత తొందరగా ఈ దోపిడీ కేసును ఛేధించి పోలీసుశాఖ ప్రతిష్టను ఇనుమడింపజేసేందుకుగానూ పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

మార్కెట్‌ను సందర్శించిన జాయింట్ డైరెక్టర్

ఖమ్మం మార్కెట్ , ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయ మార్కెట్‌ను గురువారం మార్కెటింగ్ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాసరావు సందర్శించారు. మార్కెట్‌కు ఇటీవల మిర్చి పంట పోటెత్తుతున్న నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో మిర్చి పంట క్రమబద్దీకరణ, ధరలు, పంట తోలకాలను సమీక్షించేందుకు గాను ఆయన జిల్లాలో గత మూడు రోజుల నుంచి పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన వైరా, మద్దులపల్లి మార్కెట్‌లలో సైతం మిర్చి కొనుగోళ్ళు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో గత రెండు రోజుల నుంచి మద్దులపల్లి మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్ళను ప్రారంభించి క్రయ, విక్రయాలను సజావుగా నడిపేందుకు శాఖాపరమైన నిర్ణయాలను తీసుకున్నారు. కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, గ్రేడ్‌టూ సెక్రెటరీ సృజన్‌బాబు, ఏఎస్ అంజనేయులు తదితరులు ఉన్నారు.

ఏపీఎంతో పాటు ముగ్గురు సీసీల సస్పెన్షన్

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): తిరుమలాయపాలెం మండల ఇందిరాక్రాంతి పథకంలో ఏపీఎంతోపసాటు ముగ్గురు సీసీలను సస్పెండ్ చేస్తూ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌శ్రీజ ఉత్తర్వులు జారీచేశారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ సీఈవో పోస్టు ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సుబ్లేడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సమాచార చట్టం కింద దరఖాస్తు చేశారు. దీంతో పాటు జిల్లా ఉన్నతాధికారులకు కూడా సైతం ఫిర్యాదుచేశారు. సీఈవో పోస్టుకు బీరోలు గ్రామానికి చెందిన గ్రామదీపిక కల్పన ను నిబంధనలకు విరుద్ధంగా నియమించారు. కల్పన గ్రామదీపికగా ప్రస్తుతం వ్యవహరిస్తుండగా అదనంగా సీఈవో పోస్టుకు ఎంపికచేశారు. దీంతో ఫిర్యాదుచేశారు. దీంతో ఏపీడీ నూరుద్దీన్ విచారణ చేపట్టారు. సీఈవో పోస్టులో నిబంధనలకు విరుద్ధంగా ఏపీఎం అలివేలుమంగతోపాటు సీసీలు దేవసుందరం, రేణుక, జయపాల్ విరుద్ధంగా వ్యవహరించారని విచారణలో తేలింది. దీంతో ఏపీఎంతోపాటు సీసీలను సస్పెండ్ చేసినట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

లొంగిపోయిన నక్సల్స్‌కు జీవనోపాధి కల్పిస్తాం

భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

19 మంది మావోయిస్టు దళ సభ్యులు లొంగుబాటు


మావోయిస్టులకు చెక్కులు అందజేస్తున్న ఎస్పీ

భద్రాచలం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): లొంగిపోయిన మావోయిస్టు దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. గురువారం భద్రాచలంలో ఏఎస్పీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ ఎదుట 19 మంది మావోయిస్టు దళ సభ్యులు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లొంగిపోయిన సాధారణ జీవనం గడపాలనుకునే మావోయిస్టు దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని, స్వయం గాని తమ ధ్దరలో పోలీసు స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా గతంలో సరెండర్ అయిన కిష్టారం ప్రాంతానికి చెందిన మావోయిస్టు అసిస్టెంట్ కమాండర్లు వెట్టిదేవా, మడకం గంగిలకు చెరో రూ.4 లక్షల చొప్పున క్యాష్ రివార్డును చెక్కు రూపంలో ఎస్పీ అందజేశారు. వీరు ఇరువురూ భార్యాభర్తలు.

లొంగిపోయిన డీవీసీఎం, పీపీసీఎం సభ్యులు

ఎస్పీ ఎదుట 19 మంది మావోయిస్టు దళ సభ్యులు లొంగిపోయారు. వీరిలో మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యులు అగ్రికల్చర్ టీం సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యులు నరోటి మనీష్ అలియాస్ లోకేష్ ఆకాష్ ఉన్నారు. మనీష్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా ఎడ్కా పోలీసు స్టేషన్ పరిధిలోని దేవ్‌గావ్ గ్రామానికి చెందిన వాడు. ఈయనపై రూ.8 లక్షల క్యాష్ రివార్డు ఉంది. అలాగే ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యులు పీఎల్‌జీఏ ఫస్ట్ బెటాలియన్ సభ్యులు బీజాపూర్ జిల్లా పామేడు పోలీసు స్టేషన్ పరిధిలోని జిలేరు గ్రామానికి చెందిన మడివి నందా, దంతెవాడ జిల్లా అరుణ్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని హీ రోలి గ్రామానికి చెందిన మడివి హండాలపై చెరో రూ.4 లక్షల క్యాష్ రివార్డు ఉంది. ఈ ముగ్గురితో పాటు మరో 16 మంది మిలీషియా కమాండర్, సభ్యులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్, భద్రాచలం ఎఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ ప్రీతా, 81 బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ రాజీవ్ డోగ్రా, మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, దుమ్ముగూడెం, చర్ల, అశ్వాపురం సీఐలు అశోక్, రాజీవ్ వర్మ, అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇంజనీరింగ్ పనులపై శ్రద్ధ వహించాలి: పీవో


సమీక్ష నిర్వహిస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గిరిజన గ్రామాల్లో ఐటీడీఏ ఇంజనీరింగు విభాగం ద్వారా జరుగుతున్న పనులు సంబంధిత ఇంజనీరింగు డీఈ, ఏఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఐటీడీఏ పీవో బి.రాహుల్ సూచించారు. గురువారం తన ఛాం బర్‌లో ఇల్లెందు సబ్ డివిజన్ ఇంజనీరింగు విభాగం డీఈ, ఏఈలతో డివిజన్‌లో జరుగుతున్న పనుల పురోగతిపై ఆయన మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు స ంబంధించిన పనులు పెండింగులో లేకుండా ముఖ్యంగా కిచెన్ షెడ్, డైనింగ్ హాలు తప్పనిసరిగా నిర్మాణం పూర్తి కావాలని, అలాగే అడిషనల్ క్లాస్ రూములు, పాఠశాలల కాంపౌండ్‌వాల్ పనులు పూర్తిస్థాయిలో జరగాలని, వైరాలో గిరిజన భవనం, పాఠశాల డార్మెట్రీ నిర్మాణంకు సంబంధించిన పనులు ఫిబ్రవరి 20వ తేదీ నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. పనుల పట్ల నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్ల చుట్టూ తిరగకుండా వేరే కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి పూర్తయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమలో ఈఈ చంద్రశేఖర్, డీఈ రాజు, ఏఈలు శ్రీకాంత్, హిమజ, విజయ్, మహేందర్ పాల్గొన్నారు.



అందుబాటులోకి క్యాథ్‌లాబ్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఖమ్మంకలెక్టరేట్,ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో క్యాథ్‌లాబ్‌ను గురువారం అందుబాటులోకి తీసుకొచ్చారు. గత శనివారం నుంచి కాథ్‌లాబ్‌కు అనుసంధానంగా ఉన్న విద్యుత్ ప్యానెల్‌బోర్డు మరమ్మతులకు గురవ్వడంతో సేవలు నిలిచిపోయిన అంశంపై ఆంధ్రజ్యోతిలో గురువారం 'నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్షం ' అంటూ వార్త ప్రచురితం అయ్యింది. దీనికి స్పందించిన ఆస్పత్రి అధికారులు ప్యానెల్‌బోర్డుకు మరమ్మత్తులు చేపట్టారు. శుక్రవారం నుంచి యాంజియోగ్రామ్స్, స్టంట్స్ వేయనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

రైతుబజార్ కూరగాయల ధరలు

(కిలో ఒక్కంటికి రూపాయల్లో)

టమాటా	16 రూ.
వంకాయ	18
గుత్తి వంకాయ	24
బీరకాయ	38
పచ్చిమిర్చి	24
బెండకాయ	44
బెండకాయ	44
పొట్లకాయ	34
దోసకాయ	38-44
చిక్కుడు	38
నాటుచిక్కుడు	60
గోరుచిక్కుడు	48
క్యాబేజీ	20
దొండ	28-36
సొరకాయ	18
క్యారెట్	30
క్యాప్సికం	44
అలుగడ్డ	30
ఉల్లిగడ్డ	40-45
కోడిగుడ్ల ట్రే (30 గుడ్లు)	150
కొత్తిమీర కట్ట	10

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం మార్కెట్

CINEMA సినిమా

నగరంలో చిత్రాలు..

వినోద:	తండేల్
శ్రీనివాస:	డాకూ మహరాజ్
సాయిరాం:	పట్టుదల
కేపీఎస్:	ఒక పథకం ప్రకారం
తిరుమల:	సంక్రాంతికి వస్తున్నాం
సినీగెలాక్సీ:	డియర్ కృష్ణా



మద్దులపల్లి మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి

మార్కెట్‌లో పనులు పూర్తి చేయాలి

» రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
» మద్దులపల్లి మార్కెట్ యార్డు సందర్శన

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): మార్కెట్‌లో మిగిలిన పనులను వీలైనంత తొందరగా పూర్తిచేయాలని, పంటలు విక్రయించుకునేందుకు మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గురువారం మద్దులపల్లి మార్కెట్ యార్డును మంత్రి సందర్శించారు. పాలేరు నియోజకవర్గం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మార్కెట్ చైర్మన్ భైరు హరినాదబాబు తదితరులు పాల్గొన్నారు.

మొదటిరోజు 55 బస్తాల మిర్చి కొనుగోలు

మద్దులపల్లి మార్కెట్ యార్డులో కొనుగోల్లు ప్రారంభమైయ్యాయి. మొదటిరోజు55 బస్తాల మిర్చి కొనుగోలు చేశారు. క్వింటా రూ.13,811 కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు.

మృతుల కుటుంబాలను ఆదుకుంటా

నేలకొండపల్లి: మృతుల కుటుంబాలను ఆదుకుంటానని, అండగా ఉంటానని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం మండల పరిధిలోని నేలకొండపల్లి, కొండపల్లి, భైరవునిపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మంత్రి పరామర్శించారు. తొలుత నేలకొండపల్లిలో ఇటీవల మృతి చెందిన తెలుగుదేశం నాయకుడు పాలడుగు పూర్ణచందర్‌రావు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అండగా ఉంటానన్నారు. కాంగ్రెస్ నాయకుడు గోళ్ళ శ్రీనివాసరావు సతీమణి గోళ్ళ స్వర్ణల చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఈనెల7న వివాహం జరిగిన చెన్నారానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చింతనిప్పు సైదులు కుమారుడు ప్రతాప్ కోడలు సిరిచందనలను ఆశీర్వదించారు. అంతకుముందు నేలకొండపల్లి ఓటీస్టాల్‌ను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఆరెకట్ల కొండలరావు, సూరపనేని రామకృష్ణ, తలశీల గోపాలరావు, చవలం ప్రవీణ్‌కుమార్, అక్కినేని నాగేశ్వరరావు, మద్దినేని మహేష్‌నలమాస మల్లయ్య, తాటికొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, బొడ్డుబొందయ్య, గూడవల్లి రాం బ్రహ్మం, కుక్కల హనుమంతరావు, కోనేరు కిషోర్, మానుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి పువ్వాడ



ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌ను, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం హైదరాబాద్‌లోని కేసీఆర్‌ను క్యాంపు కార్యాలయంలో పువ్వాడ అజయ్‌కుమార్ కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈసందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజాపోరాటాలు చేయాలని పేర్కొన్నారని పువ్వాడ అజయ్‌కుమార్ చెప్పారు.

పనితీరు మారకుంటే వేటు తప్పదు

» లేకుంటే జిల్లా నుంచి బయటకు వెళ్లండి
» ట్రాఫిక్ సమస్యలపై పోలీసులతో సమన్వయం చేయాలి
» పక్షంరోజుల్లో షాపింగ్‌మాల్స్ ఆక్రమణలు తొలగించాలి
» కేఎంసీ విభాగాల పర్యవేక్షకులపై కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆగ్రహం



ఖమ్మంసంక్షేమవిభాగం, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): మీ పనితీరు నాకు తెలుసు.. పనిచేసే సేవాభావం ఉంటే జిల్లాలో ఉండండి లేకుండా జిల్లా నుంచి బయటకు వెళ్లండి అంటూ కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ కేఎంసీలోని విభాగాల అధికారుల పనితీరుపై కన్నెర్ర చేశారు. గురువారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో పారిశుధ్యం, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, మెప్మా, ఇతర అంశాలపై కలెక్టర్ రెండు గంటల పాటు సమీక్షించారు. గత సమావేశంలో ఆదేశించిన అంశాలు అమలు కాకపోవటంపై సంబంధిత విభాగాల పర్యవేక్షక అధికారులను నిలదీశారు. ఉదయం వచ్చి సాయంత్రం వెళ్లి పోయే నిరుపేద వ్యాపారులపై మీ ప్రతాపం వద్దు.. బడా షాపింగ్ మాల్స్ జోలికి మీరు ఎందుకు వెళ్లటం లేదని ప్రశ్నించారు. ఖాళీప్రదేశాలను జియోట్యాగింగ్ చేసి యజమానులకు రెడ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తే ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. పారిశుధ్య కార్యచరణ లేదని ముందస్తు ప్లానింగ్ చేయాలని చెప్పినా ఎందుకు నోటీసు చేయలేదని ప్రశ్నించారు. అధికారులు తమ బాధ్యతలను చిత్తశుద్ధితో చేయాలని, రోజూ పనికట్టుకొని చెప్పటం ఉండదన్నారు. ప్రతీఅధికారి పనితీరుకు సంబంధించిన సమాచారం తన వద్ద ఉందన్నారు.

షాపింగ్ మాల్స్‌లో ర్యాంపులు ఏర్పాటు చేయాలి

బడాషాపింగ్ మాల్స్, వాణిజ్య వ్యాపార సంస్థల రహదారులను ఆక్రమించాయని పక్షంరోజుల్లో వాటిపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. షాపింగ్ మాల్స్‌కు దివ్యాంగులు వెళ్లేందుకు అనుకూలంగా ర్యాంపులు ఏర్పాటుకు నోటీసులు జారీచేయాలన్నారు. ర్యాంపుల నిర్మాణంలో రహదారులు ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లపై సంబంధిత ప్రింటింగ్ యజమానులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూబ్లీక్లబ్, నెహ్రూనగర్, ఎన్ఎస్‌పీ కాల్వ, స్టేడియం, కోర్టు ప్రాంగణం, గుంటుపల్లి సత్రం ఇతర ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్ బయటకు రావటం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని కలెక్టర్ సూచించారు.

సమన్వయంతో పని చేసి ట్రాఫిక్‌ను నియంత్రించాలి

ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు పోలీసు, మున్సిపాలిటి అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా రహదారులను రహదారులను ఇష్టానుసారంగా కట్ చేసే యంత్రాలను సీజ్ చేయాలని ఆదేశించారు. కనీస నాణ్యతా ప్రమాణాలు లేకుండా రహదారులు నిర్మాణం చేస్తున్నారని, క్వాలిటీ కంట్రోల్ పరీక్షల తర్వాతనే బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. రాబోయే వేసవిని దృష్టితో ఉంచుకొని తాగునీటి ఇబ్బందులు రాకుండా కార్యచరణ చేపట్టాలన్నారు. గతంలో ఖమ్మంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు అధికంగా వచ్చిన డివిజన్లలో ముందస్తు ఆరోగ్య కార్యచరణ నిర్వహించాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా పాల్గొన్నారు.

సీపీకి బీజేపీ నాయకుల ఫిర్యాదు

సత్తుపల్లి ఘటనలో కఠిన చర్యలు తీసుకోవాలని వినతి



సీపీకి ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

ఖమ్మంబైపాస్‌రోడ్,ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవవాలని ఇటువంటి చర్యలు మరోసారి జరగకుండా తక్షణమే కేసులు నమోదుచేయాలని బీజేపీ జిల్లా నాయకులు గురువారం సీపీ సునీల్‌దత్‌కు తన కార్యాలయంలో కలిసి ఫిర్యాదుచేశారు. బీజేపీ కార్యాలయంలో దాడిని నిరసిస్తూ సీపీకి ఫిర్యాదు అందించామని కాంగ్రెస్ నాయకులు గుండాల్లాగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఈవిషయాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి, పలువురు నాయకుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే వరకు ఊరుకునేది లేదన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు గంటేల విద్యాసాగర్‌రావు, నున్నా రవికుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వీరుగౌడ్, రవిరాథోడ్, శంకర్‌గౌడ్, సాయిరాం పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు

పోలీస్ స్టేషన్లకు పరికరాల అందజేత



బారికేడ్లతో పోలీసు అధికారులు

ఖమ్మంక్రైం,ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): వాహనదారులు రోడ్డుభద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డుప్రమాదాల కట్టడికి తీసుకుంటున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా వేగాన్ని నియంత్రించేందుకు 150 సోలార్‌బ్లింకింగ్ బారికేడ్స్, పోలీసుశాఖలో ఎవిడెన్స్ ఆధారిత పోలీసింగ్ కోసం ప్రతీ పోలీసుస్టేషన్‌కు కొత్తగా రెండు కంప్యూటర్లు, ట్యాబులు అందించినట్లు తెలిపారు. పది డిజిటల్ కెమెరాలు, 27 బ్రీత్‌అనలైజర్, 60 కంప్యూటర్‌ట్యాబ్‌లు, రెండు స్పీడ్ లేజర్ గన్స్‌ను, ఇతర పరికరాలను కమిషనరేట్‌లో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. జరిమానా విధించేందుకు డిజిటల్ కెమేరాలు, అతివేగంగా వెళ్లే వారిని కట్టడిచేసేందుకు స్పీడ్ లేజర్ గన్‌లు, ఖమ్మంరూరల్, వైరా డివిజన్ ప్రాంతాలలో ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

పండ్ల వ్యర్థాలపై జరిమానా



జరిమానా విధిస్తున్న పారిశుధ్య పర్యవేక్షకుడు

ఖమ్మంసంక్షేమవిభాగం,ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంనగరంలోని పండ్ల వ్యాపారులు రహదారుల పక్కన వ్యర్థాలను పడేయటంపై పారిశుధ్య అధికారులు స్పందించారు. కాల్వొడ్డులోని పండ్ల వ్యాపారులకు జరిమానాలను విధించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించవద్దని అవగాహన కల్పించారు. నిర్లక్ష్యంగా మరోసారి వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేఎంసీ పారిశుధ్య పర్యవేక్షకులు సాంబయ్య హెచ్చరించారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని నియోజకవర్గ స్పెషలాఫీసర్ రమేష్ తెలిపారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశంలో మాట్లాడారు. వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ భూములను గుర్తించి అన్యాక్రాంతం కాకుండాచూడాలన్నారు. ఎవరైనా ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుశిఖం భూములు కూడా గుర్తించాలని సరిహద్దులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ భూముల రికార్డులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీవీ రామకృష్ణ, డీటీ కె.నరసింహారావు, ఆర్ఐ వీరయ్య, పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు

చింతకాని,ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): బోనకల్ మండలం గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మనేని రమేష్, చింతకాని మండల కేంద్రానికి చెందిన లగడపాటి సాయిలపై గురువారం ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఓకేసు విచారణలో చింతకాని పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బోనకల్ మండల కేంద్రానికి చెందిన బూదాల మనోజ్‌పై కులం పేరుతో దూషిస్తూ ఇరువురు దాడి చేశారు. ఈ ఘటనలో మనోజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇదే ఘటనకు సంబంధం చి ఉమ్మనేని రమేష్‌ను బూదాల మనోజ్ దూషించడంతో రమేష్ ఫిర్యాదు మేరకు మనోజ్‌పై కేసు నమోదైంది.

యువకుడి ఆత్మహత్య

కల్లూరు, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి) తనకు వివాహం కావడం లేదని మనోవేదనకు గురై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కల్లూరులో జరిగింది. కల్లూరులోని తిరువూరు క్రాస్ రోడ్ వైపున ఎస్టీకాలనికి చెందిన బెజవాడ శ్రీను(25) తనకు పెళ్లి కావడం లేదని మనోవేదనకు గురయ్యాడు. దీంతో మద్యానికి అలవాటు పడి మానసికస్థితి కోల్పోయాడు. బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు.

కుర్చీలు, ఫ్యాన్ వితరణ

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): తిరుమలాయపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రానికి ఎన్ఆర్ఐ ఏలూరి రాహుల్ కుర్చీలు,ఫ్యాన్, విద్యుత్ మీటర్‌ను గురువారం వితరణగా అందించారు. పిల్లలకు అవసరమైన సామగ్రి అందించారు.

ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ టీవీల వితరణ

ఖమ్మంఖానాపురంహవేలి, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి):నగరంలోని స్వర్ణభారతి కల్యాణ మండపంలో గురువారం జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ టీవీలు, వీల్‌చైర్లను తుమ్మల యుగంధర్, చేతన్ ఫౌండేషన్ చైర్మెన్ వెనిగళ్ల రవికుమార్ అందించారు. చేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇన్ఫోసొల్యూషన్ సిస్టం ఆర్థిక సహకారంతో వీటిని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల్లో భాగంగా డిజిటల్ టీవీలు, విద్యార్థులకు ల్యాప్టాప్‌లు,దివ్యాంగులకు వీల్‌చైర్స్ కృత్రిమ పాదాలు, అందించటమే లక్ష్యంగా ఉన్నామన్నారు. ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అనిల్‌కుమార్, సీతారామయ్య, రంగారావు, కృష్ణారావు పాల్గొన్నారు.



టీవీలను అందిస్తున్న యుగంధర్

సమ్మక్క సారక్కలను దర్శించుకున్న కలెక్టర్, తుమ్మల యుగంధర్

ఖమ్మం ఖానాపురంహవేలి: ఖమ్మం నగరంలోని కాలవడు మున్నేరు ప్రాంతంలో గల రేణుక ఎల్లమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న సమ్మక్క, సారక్కలను గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ఉప్పి స్వామిచౌదరి మినీ జాతరలో భాగంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సతీష్, రవి పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి: సీఈ

మధిరటౌన్, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): మధిర విద్యుత్ సబ్ డివిజన్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ కె. రాజేష్ చౌహాన్ అన్నారు. బుధవారం రాత్రి మధిర శివాలయం విద్యుత్ సబ్ స్టేషన్‌లో శివాలయం జాతరలో సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన నూతన 100కేవీ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించారు. రాబోయే వేసవిలో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉండే అవకాశం ఉందని, సరఫరాలో ఎటువం టి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు, చర్యలు చేపట్టాలని సూచించారు. ఏదైనా ఒక సబ్ స్టేషన్‌లో అంతరాయం కలిగితే మరో సబ్ స్టే షన్ నుంచి విద్యుత్ సరఫరా తీసుకునేలా ఇంటర్ లాకింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ కె. రాజేష్ చౌహాన్ సూచించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సిరెడ్డిని గెలిపించండి

ఖమ్మంఖానాపురంహవేలి,ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సిరెడ్డిని గెలిపించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు కోరారు. గురువారం సంఘం జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వామపక్ష భావజాలం కలిగిన, ఉద్యమ నాయకుడని, ఆరేళ్లుగా సమస్యల సాధనకు శాసన మండలిలో పోరాటం చేస్తున్న నర్సిరెడ్డిని గెలిపించుకోవాల్సి బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, మనోహర్‌రాజు,నాగిరెడ్డి, సంధ్యారాణి పాల్గొన్నారు.

'అన్నం' ఫౌండేషన్‌కు సరుకుల వితరణ

ఖమ్మంఖానాపురంహవేలీ,ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): నగరంలోని అన్నం ఫౌండేషన్‌కు గురువారం హైద్రాబాద్‌కు చెందిన రిలైబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5లక్షల విలువ గల నిత్యవసర సరుకులను అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ కెవి చంద్రశేఖర్‌రావు, ట్రస్ట్ చైర్మన్ రవి హాజరయ్యారు. సరుకులను అన్నం శ్రీనివాసరావుకు అందించారు. ఇలాంటి మరిన్ని సేవలను చేయాలని ట్రస్ట్ సభ్యులను అభినందించారు.



సరుకులు అందిస్తున్న ట్రస్టు సభ్యులు

సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

ఖమ్మంఖానాపురం హవేలి,ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ నిరంతర పోరాటాలు చేస్తోందని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం పర్వతరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్టీయూ బలపరిచిన పూల రవీందర్‌ను మొదటటి ప్రాధానత్యత ఓటు వేసి అత్యధిక మోజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కరామత్ అలీ, మాధవరావు, సైదా పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టివేత

ముదిగొండ, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం వద్ద ఏపీలోని అనకాపల్లి నుంచి మహబూబాబాద్ జిల్లా కొరివికి తరలిస్తున్న 30 క్వింటాళ్ల నల్లబెల్లం, 12కిలోల తెల్లపట్టికను గురువా రం పట్టుకున్నారు.

మాజీ ఎమ్మెల్యే 'కందాళ' పర్యటన

నేలకొండపల్లి, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి గురువారం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని సదాశివపురం గ్రామంలో తమలపాకల ఉపేందర్ ఇంట్లో జరిగిన హర్షిత నూతన పట్టు వస్త్రాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం నేలకొండపల్లిలో ఇటీవల మృతి చెందిన తెలుగుదేశం నాయకుడు పాలడుగు పూర్ణచందర్‌రావు కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, డీసీఎమ్మెస్ డైరెక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నాయకులు గొలుసు రవి, బెల్లం వుల్లయ్య, అనగాని నర్సింహారావు, కొండా కనకప్రసాద్, షేక్.హుస్సేన్, యాతాకుల భాస్కర్, కోటి సైదారెడి, సిరికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సదాశివపురంలో పాల్గొన్న కందాళ

జాతీయ ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్‌ను కలిసిన ప్రవీణ్

కామేపల్లి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): అఖిల భారత ఆదివాసీ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన విక్రాంత్ భూరియా, మధ్యప్రదేశ్ ఎమ్మెల్యే తొలిసారి హైదరాబాద్ వచ్చారు. ఈ నేపథ్యంలో కామేపల్లి మాజీ జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు.

మిర్చి రైతు కంట కన్నీరు

» తగ్గిన దిగుబడులు » మద్దతు ధర లేక విలవిల



దేశినేనిపాలెంలో ఆరబోసిన మిర్చి

మధిర రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మిర్చి పంట సాగుచేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి మిరప రైతులు నష్టాల బాటలో కొట్టుమిట్టాడుతున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధిర మండలంలో 4,700ఎకరాల్లో రైతులు మిరప పంట సాగుచేశారు. నల్లి తెగులుతో దిగుబడులు బాగా తగ్గిపోవడంతోపాటు గిట్టుబాటు ధర కూడా సగానికి పడిపోవడంతో రైతన్నలకు కోలుకోలేని దెబ్బ తగిలింది. మిర్చి రైతు కోలుకోలేని నష్టాలో కూరుకుపోయి విలవిలలాడుతున్నాడు. మార్కెట్ పరిస్థితి చూస్తే ఘోరంగా కుదేలైంది.

మిరప పంట సాగుచేసిన రైతులకు ఈ సంవత్సరం బాగా దిగుబడులు తగ్గాయి. మిరపకు నల్లితెగులు ఎక్కువగా వచ్చింది. అంతేకాకుండా బొబ్బకూడా వచ్చింది. ఎకరాకు రూ.లక్షన్నర పెట్టుబడి రైతులు మిరప పంట వేశారు. గతంలో 25నుంచి 30క్వింటాళ్ల అయిన మిర్చి ఈ ఏడాది సగం మాత్రమే దిగుబడి వచ్చిందని రైతులు తెలిపారు. ఎరువులు, పురుగులమందులు, కోత కూలీ వంటి ఖర్చులు భారీగా పెరిగిపోయాయని ఈ సంవత్సరం తాము ఆశించిన దిగుబడులు రాలేదని రైతులు వాపోతున్నారు.

తేజరకం రూ.12నుంచి రూ.13వేలు, ఆర్మూర్‌రకం రూ.పదివేలు, 414మిర్చిరకం రూ.పదివేలలోపే కొంటున్నారు. గత సంవత్సరం తేజరకం రూ.20నుంచి 21వేలు ధర పలకగా, ఆర్మూర్‌రకం రూ.16వేలు పలికింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం సగానికి సగం గిట్టుబాటు ధరను రైతులు కోల్పోయారు. ముఖ్యంగా కౌలురైతుల పరిస్థితి అయితే మరీ దయనీయంగా ఉంది. కొంతమంది రైతులు అప్పులు తెచ్చి మరీ మిరప పంట సాగుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మిర్చి పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతుంది.

18ఎకరాల్లో మిర్చి సాగుచేశా

పరిటాల పూర్ణచంద్రరావు, రైతు



18ఎకరాల్లో మిర్చి పంట సాగుచేశాను. ఎకరాకు 15క్వింటాళ్ల మాత్రమే దిగుబడి వస్తుంది. మిరప ధర బాగా పడిపోయింది. ఎకరాకు రూ.1.80లక్షల వరకు పెట్టుబడి పెట్టాను. దిగుబడి తగ్గడంతోపాటు రేటు లేకపోవడంతో ఏంచేయాలో అర్థం కావడం లేదు.

నల్లి తెగులు ముంచేసింది

ఈదర లక్ష్మణ్‌రావు, రైతు, ఆత్కూరు



ఎంతో ఆశతో మిరప పంట సాగుచేసిన రైతులను నల్లి తెగులు నిలువునా ముంచేసింది. డిసెంబరు నెలలో నల్లి దాడిచేయడంతో మిరప పంటలు బాగా దెబ్బ తిన్నాయి. ఎకరాకు రూ.లక్ష నష్టం వచ్చింది.

విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి: సీఈ



మాట్లాడుతున్న సీఈ రాజేష్‌చౌహాన్

మధిరటౌన్, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): మధిర విద్యుత్ సబ్ డివిజన్‌లో విద్యుత్ సరపరాలో అంతరాయం లేకుండా చూడాలని ఎన్పీడీసీఎల్ ఛీఫ్ ఇంజనీర్ కె. రాజేష్ చౌహాన్ అన్నారు. బుధవారం రాత్రి మధిర శివాలయం విద్యుత్ సబ్ స్టేషన్‌లో శివాలయం జాతరలో సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన నూతన 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి మాట్లాడారు. రాబోయే వేసవిలో విద్యుత్ డిమాండ్ అధికంగా ఉండే అవకాశం ఉంది కావున, సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు, చర్యలు చేపట్టాలని సూచించారు. ఏదైనా ఒక సబ్ స్టేషన్‌లో అంతరాయం కలిగితే మరో సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా తీసుకునేలా ఇంటర్ లాకింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఈ సురేందర్, డీఈలు బండి శ్రీనివాసరావు, రాములు, ఏడీఈ అనురాధ పాల్గొన్నారు.

వేతనాల కోసం ఆస్పత్రి కార్మికుల నిరసన



కల్లూరులో నిరసన తెలుపుతున్న ఆస్పత్రి కార్మికులు

కల్లూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేస్తూ కల్లూరులో ఏరియా ఆసుపత్రి ముందు గురువారం కార్మికులు మోకాళ్లపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మి క సంఘం జిల్లా నాయకుడు దండు ఆదినారాయణ మాట్లాడుతూ గత నా లుగు నెలలుగా వేతనాల లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి, కాంట్రాక్టర్‌కు కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల ఎలాంటి చలనం లేదని వాపో యారు. జనవరి నెలలో సమ్మె నోటీసు ఇచ్చిన వేతనాల పట్ల అధికారుల్లో ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. కార్మికులు గత వారం రో జుల నుంచి ప్రతి రోజు ఒక గంట నిరసన తెలుపుతూ ఆస్పత్రి అధికారులకు వినతి పత్రా లు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాం బాబు, సత్తుపల్లి డివిజన్ మహిళా సమైక్య కన్వీనర్ రంజాన్‌బీ, దమాల దయాకర్, వంశీ, ప్రమోద్, నాగమణి, కోటేశ్వరి పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్‌లో విద్యార్థుల ప్రతిభ



వెంకటేశ్వరరెడ్డి



గిరిధర్

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): 2025 జేఈఈ-1 మెయిన్స్ ఫలితాలలో స్థానిక వీవీ.విద్యాలయం పూర్వపు విద్యార్థులు సత్తాచాటినట్లు ప్రిన్సిపాల్ వంశీకృష్ణ గురువారం తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వారిలో అట్టునూరి లక్ష్మీ నాగవెంకటేశ్వరరెడ్డి (99.72), హసవత్ జశ్వంత్‌రామ్ (99.52), కుర్సం గిరిధర్ (98.66), కడలి సత్యసాయి (96), గొర్ల నాగసాయి వర్షిత్‌రెడ్డి (94.37), మిరియాల నిరీక్‌గుప్తా (94)ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

వీల్‌చైర్స్ అందజేత

కారేపల్లి, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వివిధ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంలో గురువారం వీల్‌చైర్స్ అందజేశారు. వారికి చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వెనిగళ్ల రవి చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో టా స్క్‌ఫోర్స్ ఎస్ఐ పుష్పాలరామారావు, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది వెంకటలక్ష్మి, చేతన ఫౌండేషన్ సభ్యులు నవీన్, రషీద్,ముత్తినేని సురేష్ పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం



బహుమతి అందజేస్తున్న శ్రీనివాస్

ముదిగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని న్యూలక్ష్మీపురం కేజీబీవీ పాఠశాలలో గురువారం పది, ఇంటర్ విద్యార్థుల ఫేర్‌వెల్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వాసిరెడ్డి శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. స్పెషలాఫీసర్ ఇందిర, ప్రధానోపాధ్యాయులు శాంతి, మైత్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వాటర్‌ప్యూరిఫైర్ వితరణ



వాటర్‌ప్యూరీఫైర్ అందిస్తున్న విష్ణుమూర్తి

ఎర్రుపాలెం, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): మండలంలోని జమలాపురం జిల్లాపరిషత్ పాఠశాలకు అదే గ్రామానికి చెందిన మాజా ఆలయ ఈవో వాటర్ ప్యూరీఫైర్ గ్రీజర్‌ను గురువారం బహూకరించారు. దాత సతీమణి మాజీ పోస్టుమాస్టర్ స్వర్గీయ అల్లూరి భానుమతి జ్ఞాపకార్థం అల్లూరి విష్ణుమూర్తి రూ.10వేల విలువగల వాటర్ పూరీఫైర్ ను పాఠశాల హెచ్‌ఎం నాగులవంచ జ్యోతిశ్రీకి అందించారు. పదిలో మొదటి, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ, వత్సలాదేవి, తిరుమల, పద్మజ సుమలత,లక్ష్మి, శ్రీను, గ్రామస్థులు ఎల్వీ నారాయణరెడ్డి, కొల్లు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

చింతకాని, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): చింతకాని మండల కేంద్రానికి చెందిన ఈ ర్రం సాయిచంద్ అదృశ్యమైనట్లు పోలీస్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. సాయిచంద్ ఈ నెల 11వ తేదీన ద్విచక్రవాహనం పై బయటకు వెళ్లి ఇంటికి తిరిగిరాలేదు. తల్లి మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగుల్‌మీరా తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

ముదిగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. ఖమ్మం మ్యాక్స్‌విజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పయ్యావుల వెంకటేశ్వర్లు, మీగడ శ్రీనివాస్, వెంకటనారాయణ, వంశీ, శ్రీకాంత్ గ్రామస్థులు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో....

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి మండలంలోని కిష్టారం ఓసీ ప్రభావిత ప్రాంతాలలో చెరుకుపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శిరీష, మేనేజర్ రామకృష్ణ, సెక్రటరీ అఖిల్, వెల్ఫేర్ ఆఫీసర్ విజయ్‌సందీప్ తదితరులున్నారు.

కమ్యూనిస్టు ఉద్యమంలో

భద్రయ్య దంపతులు ఆదర్శనీయులు

» సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సదర్శన్‌రావు



మట్టూరి భద్రయ్య దంపతుల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కల్లూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) కమ్యూనిస్టు ఉద్యమంలో మట్టూరి భద్రయ్య, సీతారత్నం దంపతులు ఆదర్శనీయులని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు అన్నారు. కల్లూరు మండలంలోని లింగాల గ్రామంలో గురువారం పోరాట యోధులు మట్టూరి భద్రయ్య, సీతారత్నం దంపతుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ తమ రాజకీయ జీవితంలో తుది వరకు కమ్యూనిస్టు పార్టీలో ఉండి 60 దశాబ్దాలుగా ఎర్రజెండా వీడలేదని చెప్పారు. సత్తుపల్లి ప్రాంతంలో 50 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా బలంగా ఉన్న రోజుల్లో భద్రయ్య కుటుంబం ప్రజా సమస్యల కోసం ఎదురుగా నిలిచి పోరాటం చేసినారని వారు గుర్తు చేశారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాతా భాస్కరరావు, ఎం. సుబ్బారావు, బొంతు రాంబాబు, పొన్నం వెంకటేశ్వరరావు, సామినేని రామారావు, కళ్యాణపు వెంకటేశ్వరావు, శీలం సత్యనారాయణరెడ్డి, మాదాల గోపాలరావు, తన్నీరు కృషార్జునరావు, చలమల విఠల్, కట్టా అజయ్‌కుమార్, తాటి వెంకటేశ్వరరావు, దండు ఆదినారాయణ, పసుమర్తి మోహన్‌రావు, ఏనుగు సత్యం బాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చివరి భూములు తడిసే వరకు నీరందిస్తాం

» 'ఆత్మ' కమిటీ చైర్మన్ రామకోటేశ్వరరావు



మొక్కజొన్న పొలాలను పరిశీలిస్తున్న ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి

బోనకల్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): బీబీసీ పరిధిలో రైతులు సాగు చేసిన మక్క పంటలకు సంబంధించి చివర భూములు తడిసే వరకు నీరందించేలా కృషి చేస్తామని, రైతులు అధైర్య పడవద్దని ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటీ రామకోటేశ్వరరావు భరోసా ఇచ్చారు. మండలంలోని ఆళ్లపాడు మైనర్ కింద సాగు చేసిన మక్క పొలాలను గురువారం ఆయన పరిశీలించారు. నీటి తడులు ఎద్దడి లేకుండా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ కాలువల కింద సాగు చేసిన పొలాలకు నీటి ఎద్దడి రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు, షేక్ దస్తగిరి, మలాది లింగయ్య, రాయల సురేందర్, ఏఈవో రజిత తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు, మాజీ సర్పంచ్ 'రాచమళ్ల' మృతి



రాచమళ్ల మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు, గంగారం గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ రాచమళ్ల కృష్ణమూర్తి (72) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేసిన కృష్ణమూర్తి అంతకముందు గంగారం సర్పంచ్‌గా పనిచేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేశవరెడ్డి, బద్రుద్దీన్, సాంబశివరెడ్డి, జీ.కృష్ణయ్య, బోడేపూడి బాబు, పీడీ.రాజు, మధుసూదనరాజు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే చర్యలు: ఏసీపీ

వైరా, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఏసీపీ ఎం.ఎ.రెహ్మాన్ హెచ్చరించారు. ఉద్దేశపూరిత వ్యాఖ్యలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం, రెచ్చగొట్టేవిధంగా పోస్టులు పెట్టే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వైరాలోని తమ క్యాంపు కార్యాలయంలో గురువారం తనను కలిసిన కొంతమంది విలేకరులతో ఏసీపీ మాట్లాడారు. రాజకీయ, కులమత ప్రాంతీయ వివాదాలకు ఆస్కారం ఇచ్చేలా శాంతిభద్రలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చర్యలు తప్పవన్నారు. ఏ గ్రూపులో అయితే ఇలాంటి పోస్టులు పెడితే ఆగ్రూప్ అడ్మిన్‌ను కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని అందువలన అనుచిత పోస్టులకు దూరంగా సూచించారు.

దివ్యాంగులకు అవగాహన శిబిరం



దివ్యాంగులకు అన్నదానం చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

వైరా, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వైరాలోని రైతువేదికలో గురువారం నియోజకవర్గ స్థాయిలోని దివ్యాంగులకు ఐసీడీఎస్ ఏలెమ్‌కోసంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఉపకరణాలు అందజేసేందుకు అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదుమండలాల నుంచి వందలాదిమంది దివ్యాంగులు ఈ శిబిరానికి తరలివచ్చి తమకు కావల్సిన ఉపకరణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఐసీడీఎస్ పీడీ రాంగోపాల్‌రెడ్డి, మధిర సీడీపీవో బాలత్రిపుర సుందరి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శిబిరానికి వచ్చిన దివ్యాంగులకు డాక్టర్ కాపా మురళీకృష్ణ, నిర్వాహకులు అన్నదానం చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, టీచర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

'మిర్చికి మద్దతు ధర ప్రకటించాలి'

ఏన్కూరు, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): మిర్చి క్వింటాకు రూ.35వేలు మద్దతు ధర ప్రకటించాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ అనుబంధ సంఘం రైతు సంఘం జిల్లా నాయకుడు కొండే వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏన్కూరు మార్కెట్ యార్డులోని మిర్చి కొనుగోళ్లను పరిశీలించారు. అనంతరం మార్కెట్ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మిర్చిని కొనుగోలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌కే లాల్‌మియా, రాపోలు కృష్ణ, గండికోట బాబు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ



క్విజ్ విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

సత్తుపల్లిరూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లిలోని నాలుగు స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలకు కాంప్లెక్స్ వారీగా గురువారం టాలెంట్ టెస్ట్, క్విజ్ పోటీలను నిర్వహించినట్లు ఎంఈవో నక్కా రాజేశ్వరరావు తెలిపారు. ఈ పోటీలలో 3,4,5తరగతుల విద్యార్థులకు కాంప్లెక్స్ స్థాయిలో పాల్గొనగా త్వరలో మండల స్థాయిలో పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా కాంప్లెక్స్‌ల వారీగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశా రు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్లు, కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

» సీపీకి ఫిర్యాదు చేసిన బీజేపీ నాయకులు

ఖమ్మంబైపాస్‌రోడ్, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఖమ్మం జిల్లా నాయకులు గురువారం సీపీ సునీల్‌దత్‌కు ఫిర్యాదుచేశారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ బీజేపీ కార్యాలయంలో దాడిని నిరసిస్తూ సీపీకి ఫిర్యాదు అందించామని, కాంగ్రెస్ నాయకులు గుండాల్లాగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఈవిషయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి అదేవిధంగా కేంద్ర హోంశఖ సహాయమంత్రి బండి సంజయ్,బీజేపీ తమిళనాడు, కర్ణాటకసహ ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.ఈకార్యక్రమంలో గంటేల విద్యాసాగర్‌రావు, నున్నా రవికుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వీరుగౌడ్, రవిరాథోడ్, శంకర్‌గౌడ్, సాయిరాం పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి

» అలుగుబెల్లి నర్సిరెడ్డి



సత్తుపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

సత్తుపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మొదటి ప్రాధాన్యత ఓటుతో మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. గురువారం ఆయన సత్తుపల్లి మండలంలో వి స్తృతంగా పర్యటించారు. ఈ-కుబేర్‌లో బిల్లులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటినే వెంటనే ఉపాధ్యాయులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ రకాలైన మెడికల్ బిల్లులు, పెన్షనర్ల బిల్లులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కేజీబీవీ ఉపాధ్యాయుల సమ్మెకాలపు జీతం, కాలేజీలకు సంబంధించిన వివిధ రకాలైన పెండింగ్ బిల్లులను సత్వరమే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలి

» బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ



మాట్లాడుతున్న గల్లా సత్యనారాయణ

మధిరటౌన్, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తమరెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ కోరారు. గురువారం మధిరలోని బీజేపీ కార్యాలయంలో ఇన్‌చార్జి సుధీర్‌రెడ్డితో కలిసి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏలూరి నాగేశ్వరరావు, పెరుమాళ్లపల్లి విజయరాజు, సాంబ, నాగేశ్వరరావు, రమేష్ తదితరులున్నారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలి

వైరా, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మందా సురేష్ కోరారు. గురువారం వైరాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, విద్యాశాఖకు మంత్రిని నియమించాలని కోరారు. అజయ్, సందీప్, నరేష్, ప్రశాంత్, నాగేశ్వరావు, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

కల్లూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) తనకు వివాహం కావడం లేదని మనోవేదనకు గురై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కల్లూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కల్లూరులోని తిరువూరు క్రాస్ రోడ్ వైపున ఎస్టీకాలనికి చెందిన బెజవాడ శ్రీను(25) తనకు పెళ్లి కావడం లేదని మనోవేదనకు గురయ్యాడు. దీంతో మద్యానికి అలవాటు పడి మానసికస్థితి కోల్పోయాడు. బుధవారం సాయంత్రం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ హరిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అట్రాసిటీ కేసు నమోదు

చింతకాని, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): బోనకల్ మండలం గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మనేని రమేష్, చింతకాని మండల కేంద్రానికి చెందిన లగడపాటి సాయిలపై గురువారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఓ కేసు విచారణ విషయంలో చింతకాని పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బోనకల్ మండల కేంద్రానికి చెందిన బూదాల మనోజ్‌పై కులం పేరుతో దూషిస్తూ ఇరువురు దాడి చేసిన ఘటనలో మనోజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇదే ఘటనకు సంబంధించి ఉమ్మనేని రమేష్‌ను బూదాల మనోజ్ దూషించడంతో రమేష్ ఫిర్యాదు మేరకు మనోజ్‌పై కేసు నమోదైంది.

నల్లబెల్లం పట్టివేత

ముదిగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం వద్ద ఏపీలోని అనకాపల్లి నుంచి మహబూబాబాద్ జిల్లా కొరివికి తరలిస్తున్న 30క్వింటాళ్ల నల్లబెల్లం, 12కిలోల తెల్లపట్టికను గురువారం పట్టుకున్నారు. న్యూలక్ష్మీపురం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ట్రాలీ ఆటోలో 60బస్తాల్లో తరలిస్తున్న 30క్వింటాళ్ల నల్లబెల్లం, 12కిలోల తెల్లపట్టికను పట్టుకున్నారు. వీటి విలువ రూ.1,80,880ఉంటుందని సీఐ మురళీ తెలిపారు. ఈమేరకు డ్రైవర్ అనిల్ తోపాటు వాహన యజమాని కొరివి ఇజ్రాయేల్, బెల్లం వ్యాపారి వెంకట్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ మురళీ తెలిపారు. నల్లబెల్లం పట్టుకున్న ఎస్ఐ అనంతరాములు, హెడ్ కానిస్టేబుల్ కలీక్, కానిస్టేబుల్ ఉపేందర్‌ను ఆయన అభినందించారు.

ఎమ్మెల్సీగా గెలిపించండి

» బీజేపీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి



మాట్లాడుతున్న సరోత్తంరెడ్డి

వైరా, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మద్దతుతో పోటీచేస్తున్న తనను గెలిపించాలని పులి సరోత్తంరెడ్డి కోరారు. బుధవారం రాత్రి వైరాలో జరిగిన అసెంబ్లీ నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని ఉపాధ్యాయుల మద్దతు కోరారు. ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి శ్రీలతారెడ్డి, నియోజకవ ర్గ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యద ర్శి భూక్యా శ్యామ్‌రాథోడ్, పట్టణ, మండల అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, కోసూరి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

గురుకులాల పనివేళలు మార్చాలి

» యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి



మాట్లాడుతున్న చావా రవి

పెనుబల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గురుకులాల్లో పనివేళలను విద్యార్థులు, ఉపాధ్యాయులకు అనుకూలంగా నిర్వహించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి డిమాండ్ చేశారు. గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జి.వీరస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, ఈవీ.రామారావు పాల్గొన్నారు.

'తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలి'

బోనకల్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): సరిహద్దు చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీని పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ పున్నమ్ చందర్ సూచించారు. బోనకల్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోళ్లను సరఫరా చేసే వాహనాలతో పాటు అక్రమ ఇసుక రవాణా తోలకాలకు సంబంధించి వాహనాల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో గిర్దావర్ లక్ష్మణ్, పశు వైద్యాధికారి అన్వేష్ తదితరులున్నారు.